



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 21-07-2022 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 260 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## రామాయపట్నం పోర్టుతో ఏపీకి ఎంతో మేలు..

■ రవాణా ఖర్చుకూడా గణనీయంగా తగ్గుతుంది. ■ ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతుంది

■ సహకరించిన వాళ్లకు కృతజ్ఞతలు - ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి




నెల్లూరు/ప్రకాశం: రామాయపట్నం పోర్టుతో రాష్ట్రానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. బుధవారం పోర్టు పూజా కార్యక్రమం, శంకుస్థాపనల సందర్భంగా నిర్వాసితులను ఉద్దేశించి ప్రసంగించారు ఆయన. రామాయపట్నం పోర్టు రావడం వల్ల ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతుంది. ఎంతో మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. రవాణా ఖర్చుకూడా గణనీయంగా తగ్గుతుంది. పోర్టు వల్ల రవాణా ఖర్చు కూడా తగ్గుతుంది. ప్రత్యక్షంగా వేల మందికి.. పరోక్షంగా లక్షల మందికి ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు. పోర్టు రావడానికి సహకరించిన గ్రామాలకు, లోన్లు ఇచ్చిన బ్యాంకులకు వేదిక నుంచి కృతజ్ఞతలు తెలియజేశారు సీఎం జగన్. పోర్టులో 75 శాతం స్థానికులే ఉద్యోగాలని మరోమారు వేదిక నుంచి స్పష్టం

తరువాయి 2లో..



## అనిత..జాగ్రత్త..!

- భారతమ్మ కాలి గోటి కూడా సరిపోవు
- సంస్కారహీనంగా మాట్లాడితే ఊరుకోం
- భువనేశ్వరి, బ్రాహ్మణి కోసం మాట్లాడుతాం
- ఐరన్ లెగ్ అంటే చంద్రబాబుదే
- టీడీపీ మహిళాధ్యక్షురాలు అనితపై ఎమ్మెల్సీ వరుద కళ్యాణీ ధ్వజం



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారని, మహిళలను ఆర్ధికంగా, సామాజికంగా ముందుకు తీసుకువెళ్తున్నారని, దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మహిళలకు రక్షణ కల్పిస్తున్నారని వైసీపీ ఎమ్మెల్సీ వరుద కల్యాణీ వెల్లడించారు. అర్హత ఉన్న పేదలందరికీ పథకాలను ఇంటికే పంపిస్తున్నారన్నారు. జగన్ కు ఆదరణ పెరిగింది. ప్లీనరీ చూసాక టీడీపీ అధినేత చంద్ర బాబుకు నిద్ర పట్టడం లేదు. నోట మాట పెగలడం లేదు. జగన్ పై అక్కసుతో ఇష్టం వచ్చిన అబద్ధాలు మా పార్టీపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత..ఒక అబద్ధాల అనిత.. అభండాల అనిత అని విశాఖలో అంటున్నారు. జగన్ సీఎం అయ్యాక కరోనా వచ్చిందని అనిత అవివేకంగా మాట్లాడుతోంది. ఐరన్ లెగ్ జగన్ ది అంటున్నారు అనిత కానీ.. ఐరన్ లెగ్ అంటే చంద్రబాబుదే అని వరుద కల్యాణి ఎద్దేవా చేసారు. జగన్ ఏపీకీ సీఎంనా.. ప్రపంచంలోని అన్ని దేశాలకు ప్రధాని మంత్రా.. చంద్రబాబు.. కరువు కవల పిల్లలు.. పుష్కరాల్లో అనేక మంది చనిపోయారు. ఆయనదే ఐరన్

తరువాయి 2లో..

## ఏపీ హైకోర్టుకు ఏడుగురు కొత్త జడ్జిలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఏడుగురు కొత్త జడ్జిల నియామకానికి కొలీజియం సిఫారసు చేసింది. ఏడుగురు న్యాయాధికారులకు జడ్జిలుగా పదోన్నతి లభించింది. సీజేఐ ఎన్వీ రమణ నేతృత్వంలో కొలీజియం సిఫార్సు చేసింది. హైకోర్టు జడ్జిలుగా అడుసుమిల్లి వెంకట రవీంద్రబాబు, వక్కలగడ్డ రాధాకృష్ణ కృపా సాగర్, బండారు శ్యామ్ సుందర్, ఊటూకూరు శ్రీనివాస్, బొప్పన వరాహ లక్ష్మీ నరసింహ చక్రవర్తి, తల్లాప్రగడ మల్లికార్జునరావు, దుప్పల వెంకటరమణలను కొలీజియం సిఫారసు చేసింది.

## ఏపీలో ప్యాక్స్ కంప్యూటరీకరణ

ఢిల్లీ : వచ్చే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ లోని 1922 ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘాలను కంప్యూటరీకరణ చేయనున్నట్లు సహకార శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. రాజ్యసభలో బుధవారం విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఈ విషయం చెప్పారు. కంప్యూటరీకరణ ద్వారా దేశంలోని 63 వేల ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘాల సామర్థ్యాన్ని పెంపొందించి, వివిధ రకాల సేవలు అందుబాటులోకి తేవడం, పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడం కంప్యూటరైజేషన్ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు.

రాష్ట్ర సహకార బ్యాంక్‌ల జాతీయ సమాఖ్య (నాఫ్సకాబ్) లెక్కల ప్రకారం 2019-20 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో 1,992 ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయి. వాటిలో 1922 సంఘాలలో ఇప్పటికే నాబార్డ్ సర్వే చేసింది. ఈ మొత్తం సంఘాలలో ఎన్నింటిని కంప్యూటరీకరణ చేయాలో రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి చెప్పారు.

## ఏకలవ్య స్కూళ్లలో వంద శాతం పాస్

రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు




న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్ళలో 2020-21 విద్యా సంవత్సరంలో పది, పన్నెండో తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీమతి రేణుక సింగ్ వెల్లడించారు. రాజ్యసభలో బుధవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో అడ్డతీగల, రంపచోడవరంలో కొత్తగా ఏర్పాటు చేసిన వాటితో సహా మొత్తం 28 ఏకలవ్య పాఠశాలలు ఉన్నట్లు తెలిపారు. 2019-20 విద్యాసంవత్సరంలో ఏకలవ్య సూళ్ళ నుంచి ఉత్తీర్ణులైన వారిలో 64 శాతం మంది అండర్ గ్రాడ్యుయేట్, 7 శాతం ఇంజనీరింగ్, 1.6 శాతం మెడికల్, 9 శాతం మెడికల్ సంబంధిత సర్వీసులు, 6 శాతం ఇతర వృత్తి విద్యా కోర్సులలో చేరినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందని పేర్కొన్నారు. ఏకలవ్య విద్యార్థులకు సంబంధించిన సమగ్ర సమాచారం సేకరించేందుకు నేషనల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ (ఎన్‌ఈఎస్‌టీఎస్) మేనేజీరియల్ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను అభివృద్ధి చేసినట్లు మంత్రి తెలిపారు. గిరిజన మంత్రిత్వ శాఖ, ఫేస్ బుక్ సంయుక్తంగా గోల్ (గోయింగ్ ఆన్‌లైన్ యాజ్ లీడర్స్) అనే వినూత్న కార్యక్రమం ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన గిరిజన యువత, మహిళలు డిజిటల్

తరువాయి 2లో..

## ఏయూతో విశాఖ ఫార్మాసిటీ ఎంఓయూ

అడ్వాన్స్‌డ్ సైంటిఫిక్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు కానుంది




ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న రెండు సంస్థల ప్రతినిధులు

ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) :ఆంధ్రవిశ్వవిద్యాలయంతో విశాఖ ఫార్మసిటీ లిమిటెడ్ అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం ఉదయం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, విశాఖ ఫార్మసిటీ ఎండి డాక్టర్ పి.పి లాల్ కృష్ణలు సంతకాలు చేశారు. అనంతరం ఒప్పంద పత్రాలను మార్పుచుకున్నారు. అవగాహన ఒప్పందంలో భాగంగా ఏయూ-విశాఖ ఫార్మసిటీ లిమిటెడ్ సంయుక్తంగా ఏయూలో అడ్వాన్స్‌డ్ సైంటిఫిక్ రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తాయి. ప్రత్యేకమైన విధానంలో దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఫార్మదిగ్గజంతో కలసి సంయుక్తంగా ఇటువంటి ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మరంగ పరిశ్రమల అవసరాలుకు అనుగుణంగా, పరిశోధనలు, నూతన ఔషధాల గుర్తింపు తదితర రంగాలలో కేంద్రం సేవలు అందిస్తుంది. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో పేర్కొన్న విధంగా సంయుక్త భాగస్వామ్యంతో విద్యార్థులకు, సమాజానికి ఉపయుక్తంగా దీనిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. విశాఖ ఫార్మసిటీ ఎం.డి డాక్టర్ పి.పి లాల్ కృష్ణ మాట్లాడుతూ తక్కువ ధరకే ప్రజలకు ఔషధాలను అదించడం లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఔషధ అణ్వేషణ, ఉత్పత్తిలో ఎంతో ప్రగతిని సాధించాల్సి ఉందన్నారు. సమాజానికి ఉపయుక్తంగా, రాష్ట్రం గర్వించే దిశగా పనిచేస్తామన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ చారిత్రాత్మక ఎంఓయూగా ఇది నిలుస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి దార్శినికంగా పనిచేస్తూ,

తరువాయి 2లో..




## బీచ్ రోడ్డు లో పారిశుధ్య నిర్వహణ పై కమిషనర్ ఆగ్రహం




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : బీచ్ రోడ్డు లో పారిశుధ్ధ్య పనులు సరిగా నిర్వహించ నందున జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ ప్రజారోగ్య శాఖల అధికారులు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మూడవ జోన్ పరిధిలో బీచ్ రోడ్డు లోని పార్క్ హోటల్ నుండి కాళీ మాత గుడి వరకు పర్యటించారు. ఈ సందర్భంగా బీచ్ రోడ్డు సెంట్రల్ మీడియంలో వ్యర్ధాలు అధికంగా ఉండటంతో శానిటరీ అధికారులపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సెంట్రల్ మీడియంలోని వ్యర్ధాలను అధికారులు, కార్యదర్శులతో పాటు ఆయన కూడా శుభ్రం చేశారు. పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. నిత్యం ఎంతో మంది పర్యాటకులు బీచ్ కు వస్తారని, వారికి మంచి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు మార్గంలోను, సెంటర్ మీడియం లోనూ వ్యర్ధాలు లేకుండా చూడాలని, పార్క్ హోటల్ నుండి కోస్టల్ బ్యాటరీ వరకు పలు విభాగాలుగా విభజించి ఒక్కొక్క విభాగానికి ఒక్కొక్క కార్యదర్శి పర్యవేక్షించాలని ఆదేశించారు. బీచ్ రోడ్డు లో మొక్కలను పెంచేందుకు అనుకూల పరిస్థితులపై మొక్కల విభాగపు అధికారిని ఆరా తీశారు. అనంతరం జివిఎంసి ఎకో బజారును పరిశీలించి, అందులో స్వయం సహాయక సంఘం గ్రూపుల ద్వారా క్లాత్, జూట్ బ్యాగులను అమ్మించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఎడి(హార్టికల్చర్) ఎం దామోదరరావు, జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, ఎసిపి వెంకటేశ్వర రావు, ఎఎంఒహెచ్ డాక్టర్ సునీల్, కార్య నిర్వాహక ఇంజినీరు శ్రీనివాసరావు, సహాయక ఇంజినీర్లు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## 95వ వార్డులో స్పోర్ట్స్ థీం పార్క్ కు మేయర్ శంఖుస్థాపన



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :- ప్రజలకు ఆహ్లాదమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి వార్డులో పార్కుల అభివృద్ధి చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె 8వ జోన్ 95వ వార్డు లోని రత్నగిరికాలనీలో రూ.1.94 కోట్ల వ్యయంతో స్పోర్ట్స్ థీం పార్క్ కు పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్, వార్డు కార్పొరేటర్ ముమ్మన దేవుడుతో కలిసి శంఖుస్థాపన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో శాసనసభ్యులు, కార్పొరేటర్లు సమిష్టిగా నగర అభివృద్ధిపై ఎంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వార్డు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు జివిఎంసి నిధుల నుండి రూ.1.94 కోట్ల రూపాయలతో స్పోర్ట్స్ థీం పార్క్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

అనంతరం స్థానిక శాసన సభ్యులు మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రతి వార్డును అంచెలంచెలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి నియోజక వర్గానికి 2 కోట్ల రూపాయలు నిధులు కేటాయించారని, ఆ నిధులను ప్రధాన సమస్యలు అధికంగా ఉన్న చోట ఖర్చు చేస్తామని తెలిపారు. అంతేకాకుండా జివిఎంసి నిధులు వెచ్చించి వార్డును అభివృద్ధి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, అసిస్టెంట్ ఇంజనీరు ఇతర వైఎస్ఆర్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య స్కూళ్ళలో వంద శాతం పాస్

ప్రక్రియలో సాధికారిత సాధించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఆన్లైన్ శిక్షణా విధానాల ద్వారా గిరిజన యువతీయువకులలో డిజిటల్ లిటరసీ, లైఫ్ స్కిల్స్పై శిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం గోల్ ఉద్దేశంగా మంత్రి పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## రామాయపట్నం పోర్టుతో ఏపీకి ఎంతో మేలు..



చేసిన సీఎం జగన్.. ఆ చట్టం తెచ్చిన ప్రభుత్వం తమదేనని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆరు పోర్టులు కాకుండా మరో నాలుగు పోర్టులు తేబోతున్నామని, తొమ్మిది ఫిషింగ్ హార్బర్లు, నాలుగు పోర్టుల పనులు వేగవంతం చేశామని అన్నారు. త్వరలోనే మిగతా వాటికి భూమి పూజ చేస్తామని సీఎం జగన్ వెల్లడించారు.

తొలిదశ పనులను 36 నెలల్లో పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుంది. రాష్ట్ర ప్రభుత్వ సంస్థ ఏపీ మారిటైం బోర్డు కింద 'రామాయపట్నం పోర్టు డెవలప్మెంట్ కార్పొరేషన్' ఈ ప్రాజెక్టును నిర్మించనుంది. కార్గో, బొగ్గు కంటెయినర్ల కోసం తొలిదశలో నాలుగు బెర్తుల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పోర్టు ద్వారా ఏటా 25 మిలియన్ టన్నుల ఎగుమతులు జరపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

ఐదు సంవత్సరాలు ఏం చేయకుండా.. సరిగ్గా ఎన్నికల ముందు వచ్చి టెంకాయ కొట్టి శంకుస్థాపన అని చంద్రబాబు ప్రకటించుకున్నారు. ఇదెంత అన్యాయమని ప్రశ్నించారు సీఎం జగన్. ఎలాంటి అనుమతులు లేకుండానే గత ప్రభుత్వం పోర్టుకు శంకుస్థాపన పేరిట ప్రజలను మభ్యపెట్టింది. భూ సేకరణ, డీపీఆర్ లేకుండానే శంకుస్థాపన హడావిడి చేసిందని, కానీ, తమ ప్రభుత్వం అన్ని క్లియరెన్స్లతో పక్కాగా ముందుకు సాగుతోందని.. ప్రజలు ఇది గమనించాలని సీఎం జగన్ కోరారు.




# అనిత..జాగ్రత్త..!

లెగ్. జగన్ సీఎం అయ్యాక కరువు మండలాలు లేవు. జగన్ ది గోల్డెన్ లెగ్. జగన్ సతీమణి భారతమ్మ కోసం మాట్లాడే అర్హత అనితకు లేదు. భారతి కాలి గోటుకు కూడా అనిత సరిపోదు అని కల్యాణి విమర్శించారు. భారతమ్మ ఎన్నడూ రాజకియాల్లో లేరు. ఆమె బాధ్యత గల మహిళగా ఉన్నారు. జగన్ ను జైల్లో పెట్టినపుడు భారతి అనేక సంస్థలను ధైర్యంగా నడపారు. ఆమె ధైర్యానికి, మనో నిబ్బరానికి సెల్యూట్ చేయాలి. భారతి విజయవంతమైన పారిశ్రామిక వేత్త, గృహిణ, మహిళ. అంతర్జాతీయ యూనివర్శిటీలో జగన్ కుమార్తె సీటు సాధించారంటే భారతి పాత్ర ఏమిటో అనిత తెలుసుకోవాలి. జగన్ భార్య దేశానికి గర్వకారణమైన మహళ. దిగజారుడు విమర్శలు భాధాకరమన్నారు . దీని వెనుక చంద్రబాబు ఉన్నారు. జగన్ కుమార్తె కు పట్టా వస్తే చంద్రబాబు కుళ్లు కున్నారు. బాబు సీఎంగా ఉన్నపుడు చేయలేని అభివృద్ధి పనులు జగన్ చేస్తున్నారు కనుకే ఈ విమర్శలు చేస్తున్నారని కల్యామీ ఆరోపించారు. ప్రభుత్వ భూములు తీసుకుని ప్రభుత్వానికే అమ్మేసిన ఘనురాలు అనిత. టీడీపీ మహిళలు, చంద్రబాబు ఇంట్లో మహిళల కోసం మేము మాట్లాడలేమా.. జగన్ సతీమణి భారతి సూట్ కేసు మోసారని అంటున్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నపుడు భువనేశ్వరి, బ్రాహ్మణి ఎన్ని సూట్ కేసులు మోసారో చెప్పాలి. ఎన్టీఆర్ ను చంద్రబాబు వెన్నుపోటు పొడిచినప్పుడు భువనేశ్వరి ఎన్ని సూట్ కేసులు మోసారో చెప్పాలి. సంస్కారం లేని పార్టీ టీడీపీ అని ధ్వజమెత్తారు. జగన్ గారి సూచనలు మేరకే సంయమనం పాటిస్తున్నాం.

ఇంకోసారి ఇలాంటి దిగజారి మాట్లాడితే సరైన సమాధానం చెబుతాం అని వరుద కల్యాణీ హెచ్చరంచారు. సాక్షిలో వార్తలు వచ్చినందుకు భారతిని అరెస్ట్ చేయాలని బాబు అంటున్నారు. హెరిటేజ్ వాహనాల్లో ఎర్ర చందనం దొంగతనం జరిగినపుడు భువనేశ్వరి, బ్రాహ్మణిలను అరెస్ట్ చేసారా.., సాక్షిలో వార్త వచ్చిన భారతమ్మను అరెస్ట్ చేయాలన్న వాదన సరైంది కాదు. అనిత, బాబు సాక్షిలో తప్పుడు వార్తలు రాస్తున్నారని ఆరోపిస్తున్నారు. గతంలో బాబు ముఖ్యమంత్రగా ఉన్నపుడు మీరు ఏదైనా తప్పుడు వార్త వస్తే నిరూపించారా.. అని వరుద కల్యాణీ ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో పంచాయతీలు స్వర్ణయుగం ఆని అని చెబుతున్నారు. కానీ మరి జన్మభూమి కమటీలు ఎందుకు వేసారు. జన్మభూమి కమిటీల వలనే పంచాయతీలు నిర్వీర్యం అయ్యాయని నిరూపతం అయింది. జగన్ పాలనలో అప్పులన్నీ కూడా పారదర్శకత ఉంది. అన్నింటికీ లెక్కలున్నాయి. బాబు హయాంలో లక్షా 11 వేల కోట్లుకు లెక్క చెప్పాలని కేంద్రం చెబుతోంది. దీనికి సమాధానం చెప్పాలని కల్యాణీ డిమాండ్ చేసారు. తన హయాంలో రాష్ట్రాన్ని అన్ని విధాలా నాశనం చేసారు.

బాబు తన జీవిత కాలంలో ముఖ్యమంత్రి కాలేరన్న విషయాన్ని అనిత గుర్తు పెట్టుకోవాలి. సచివాలయం, ఆర్బీకే, వాలంటీర్లును కేంద్రం, అనేక రాష్ట్రాలు ప్రశంసిస్తున్నాయి. మూడేళ్లలో 28 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చిన ముఖ్యమంత్రిని దేశంలో ఎకకడైనా చూసారా.. మూడేళ్లలో ప్రతిపక్షాని నామారూపాలు లేకుండా చేసిన సీఎంను ఎక్కడైనా చూసారా.. జగనగ్ వంటి సీఎం ను చేతనైతే ప్రశంసించండి. అని సవాల్ చేసారు. తెలుగుదశం పార్టీలో మహిళలకు గౌరవం లేదు. కలుపు మొక్కలులా టీడీపీలో మహిళలను ఎరవేస్తారు.. దివ్యవాణి వ్యవహారమే ఉదాహరణ అని కల్యాణీ ఉదహరించారు. అనిత సంస్కారవంతంగా మాట్లాడాలి. జగన్ విధాన నిర్ణాయాలపై విమర్శలు చేస్తే మేము సమాదానం చెప్తాం.. సభ్యత సంస్కారం మరిచి మాట్లాడితే మా ప్రతి స్పందన గట్టిగా ఉంటుంది. మీ భువనేశ్వర, బ్రాణహ్మాణి కోసం మాట్లాడాల్సి ఉంటుంది జాగ్రత్త అని వరుద కల్యాణీ హెచ్చిరించారు.

## ఏయూతో విశాఖ ఫార్మసిటీ ఎంఓయూ

విశ్వవిద్యాలయానికి స్వేచ్ఛను అందిస్తున్నారన్నారు. ఇటువంటి కేంద్రాలు విశ్వవిద్యాలయానికి అంతర్గత నిధులను సమకూర్చడానికి ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. ఫార్మశీతో పాటు పలు విభాగాల విద్యార్థులకు సైంటిఫిక్ రీసెర్చ్ సెంటర్ ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్,ఆచార్య కె.వి రమణ మూర్తి, పాలక మండలి సభ్యులు ఆచార్య క్రిష్ణమంజని పవార్, రీసెర్చ్ డీన్ ఆచార్య కె.బసవయ్య, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# షిప్ యార్డ్ లో మరొక ప్రమాదం

### - భద్రతా లోపంతో నిండు ఎల్ సిరీస్ కార్మికుడు ప్రాణం బలి
### - నష్ట పరిహారం కోటి డిమాండ్ - కార్మికుడి కుటుంబానికి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలి






ములగాడ (విజయభాను న్యూస్ ): హిందుస్థాన్ షిప్ యార్డ్ కర్మాగారంలో ఎల్ సిరీస్ విభాగంలో పారిశ్రామిక ప్రాంతానికి చెందిన అప్పల రెడ్డి అనే కార్మికుడు మంగళవారం తన విధుల్లో భాగంగా డ్రైడాకులో విధులు నిర్వర్తిస్తుండగా అతి భారీ గేటును పైకి లేపే ప్రక్రియలో భాగంగా రోలింగ్ సంబంధించిన అతి బరువు గల రోప్ తెగిపోయి కొంత భాగం అప్పల రెడ్డి కడుపులోకి గుచ్చుకుపోవడంతో కడుపులోని పేగులన్నీ బయటకు వచ్చి వేయడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఈ విషయం గ్రహించిన తోటి కార్మికులు వెంటనే విషయాన్ని యాజమాన్యానికి తెలియజేశారు. వెంటనే స్థానిక మల్కాపురం పోలీసులకు సమాచారం అందజేయడంతో కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయమై బుధవారం ఎల్ సిరీస్ ఎం సిరీస్ వివిధ విభాగాలకు చెందిన కార్మికులు గేటు వద్ద బైఠాయించి మృతుని కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని మృతుని కుటుంబానికి తగిన పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించి వారి కుటుంబంలో ఒక వ్యక్తికి ఉద్యోగం కల్పించే విధంగా స్పష్టమైన హామీ ఇచ్చి (లికిత పూర్వకం గా హామీ ఇవ్వాలని) తోటి కార్మికులందరూ గేటు వద్ద ధర్నా చేయడంతో కొంత సేపు ఉద్రిక్తత నెలకొంది. ఈ ప్రమాదంపై పలువురు కార్మికులు మాట్లాడుతూ గతంలో అతి భారీ క్రేన్ ప్రమాదంలో మృతి చెందిన వారికి అరకొరకగా నష్టపరిహారం చెల్లించారని దానిలో కూడా కొంతమందికే న్యాయం జరిగిందని పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని యాజమాన్యం నిరంకుశత్వంగా పనిచేస్తుందని అధికారుల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం వలన భద్రతా లోపాల వల్ల కార్మికులు బలి అవుతున్నారని ఎన్ని ప్రమాదాలు జరిగిన యాజమాన్యం బాధితులకు తగిన న్యాయం చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేసారు. ప్రమాదాల నివారణ కు తగిన భద్రతా ప్రమాణాలు పాటించాలని , బాధిత కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని లేని యెడల న్యాయ పోరాటం చేస్తామని హెచ్చిరించారు. ఈ ధర్నాలో ఎల్ సిరీస్, ఎం సిరీస్ కార్మికులు పాల్గొన్నారు.

## కుమారుడి పేరిట అంగన్వాడీ భవనం పునర్నిర్మాణం

గాజువాక (విజయభాను న్యూస్ ): చనిపోయిన తన కుమారుడి పేరిట ఓ తండ్రి అంగన్వాడీ భవన పునర్నిర్మాణం చేపట్టి సేవా తత్పరతను చాటుకున్నారు. హెచ్పిసిఎల్ ఉద్యోగి ఎం ఎం నాయుడు కుమారుడు బాల లోకేష్ ఇటీవల అకాల మరణం చెందాడు. సామాజిక సేవ అంటే పరితపించే తన కుమారుడు చనిపోయాక అతని పేరిట ఏదో ఒక కార్యక్రమం చేపట్టాలని తలచి 65 వ వార్డు,బీసీ రోడ్డు గిరిజా కోలనీలోని శిథిలావస్థకు చేరుకున్న అంగన్వాడీ భవనాన్ని పునర్నిర్మించాలని నిర్ణయించాడు.

అనుకున్నట్టు గానే నెలల వ్యవధిలోనే భవనాన్ని పూర్తి చేశాడు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి,వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు చేతుల మీదుగా భవనాన్ని ప్రారంభించారు. పిల్లల అవసరాన్ని గుర్తించి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి తన కుమారుడి ఆశయాలను సేవల ద్వారా ముందుకు తీసుకు వెళుతున్న నాయుడిని అభినందించారు. కార్యక్రమంలో జె షణ్ముఖరావు,మేకల వేణు,దీప్తి రంజన్,సురేంద్ర ప్రసాద్,స్థానిక నాయకులు నాగిశెట్టి శ్రీనివాస్,లోకనాథం,ఇరోతి గణేష్,మంగునాయుడు,ఓలేటి నూకరాజు,పెంద్ర రాజు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# అండి బోయిన లక్ష్మి నవ్యశ్రీ లకు బంగారు పథకాలు




గాజువాక (విజయభాను న్యూస్ ): నంద్యాల జిల్లాలో ఈనెల 16 , 17 తేదీల్లో ఏపీ స్టేట్ పవర్ లిఫ్టింగ్ పోటీలను ఏపీ స్టేట్ పవర్ లిఫ్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహంకాళి హనుమాన్ వ్యాయామశాలచక్ర సంఘం వారు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నంద్యాల నియోజకవర్గం ఎంపీ ప్రభాకర్ , ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలకు వివిధ జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. విశాఖపట్టణం జిల్లా పెదగంట్యాడ మండలం నుండి న్యాయవాది , క్రీడాకారిణి అండీ బోయిన లక్ష్మి, న్యాయవాది అండి బోయిన నవ్యశ్రీ లు పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించారు. రామకృష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ అధినేత రామకృష్ణ ఏపీ స్టేట్ పవర్ లెటర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అండి బోయిన అప్పారావు, భాస్కర్ చేతుల మీదుగా మెడల్స్ సర్టిఫికెట్స్ అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామకృష్ణ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో పోటీలను నిర్వహించడం నలుమూలల నుండి క్రీడాకారులు హాజరవటం ఈ పోటీల్లో విజయం సాధించిన వారికి నా చేతుల మీదుగా మెడల్స్ అందించడం నిజంగా చాలా ఆనందకరంగా ఉందని, గెలుపొందిన క్రీడాకారులు అందరూ నేషనల్ కు ఇంటర్నేషనల్ స్థాయికి ఎదగాలన్నారు. ఏపీ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ గోల్డ్ మెడల్స్ విజేత అండి బోయిన లక్ష్మి మాట్లాడుతూ నంద్యాలలో 2వ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2022 , 4వ బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ 2022 పోటీలను నిర్వహించిన నంద్యాల మహంకాళి హనుమాన్ వ్యాయామశాల వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ క్రీడాకారులు అందరూ క్రీడల్లో రాణించాలని నేషనల్ స్థాయి ఇంటర్నేషనల్ స్థాయిలో గెలుపొందలని దీనివలన భవిష్యత్తులో వారి యొక్క చదువులకు ఉద్యోగ అవకాశాలకు రిజర్వేషన్స్ లభిస్తాయనీ క్రీడల వలన ఆరోగ్యంగా జీవించగలరు ప్రతిరోజు ప్రాక్టీస్ కంపల్సరిగా చేయాలని తెలియజేశారు. మెడల్స్ గెలుచుకున్న వాళ్ళందరికీ కంగ్రాచ్యులేషన్స్ చెప్పారు. ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొని గోల్డ్, సిల్వర్, బ్రాంచ్ మెడల్స్ గెలుచుకున్నారు.

# 29వ వార్డులో ఇంటి పట్టాలు పంపిణీ చేసిన

## వార్డు కార్పొరేటర్ ఉరికిటి నారాయణ రావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో బాగంగా దక్షిణ నియోజకవర్గ పరిధి 29వ వార్డులో లబ్ధిదారులకు 29వ వార్డు కార్పొరేటర్ ఉరికిటి నారాయణ రావు ఆధ్వర్యంలో దండుబజార్ సచివాలయంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉరికిటి నారాయణ రావు మాట్లాడుతూ ప్రతి అక్క చెల్లెమ్మలకి సొంత ఇంటి కల నిజం చేయాలని దృఢసంకల్పంతో మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని ఆశయంతో ఇంటి

పట్టా అందజేయడం జరుగుతుందని అలాగే వార్డులో ప్రతి ఏరియాలోకి వెళ్లి ప్రతి లబ్ధిదారునికి అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లిసచివాలయ సిబ్బంది, సీఓ రత్నం, వార్డ్ ఆర్.పీ లు,వార్డ్ నాయకులు, కార్యకర్తలు ,వాలంటర్ల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోకం శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం (విజయభాను న్యూస్) : ప్రముఖ పారిశ్రామికవేత్త, వైసీపీ నేత బోకం శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు తవ్వవానిపాలెంలో మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్, అనకాపల్లి జిల్లా రూరల్ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, జెడ్ పి వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, ఎంపీపీ బోకం సూర్యకుమారి రాము నాయుడు, లతో పాటు మండల వైసీపీ అధ్యక్షుడు కర్రి బాబు పలువురు సర్పంచ్ లు, ఎంపీటీసీ లు బోకం శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో శ్రీనివాస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. శ్రీనివాసరావు స్వగ్రామం తవ్వవాని పాలెం లో మంగళవారం శ్రీనివాస్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, యువకులు స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుమారు 78 మంది యువకులు, మహిళలు రక్తదానం చేసారు. గ్రామంలో పేదలకు 150 బస్తాల బియ్యం ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పగటిపూట మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేయడంతో పాటు, అదే రోజు రాత్రి పలువురు ప్రజాప్రతినిధులకు, ఇతర వి ఐ పి లకు అధికార, అనధికారు లకు విందు భోజనం ఏర్పాటు చేసారు. . అనంతరం మంగళవారం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.అంతకు ముందు ఇటీవల జరిగిన మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులై పాఠశాల లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన ఆరు ప్రభుత్వ పాఠశాలకు చెందిన 12మంది విద్యారులకు ప్రథమ స్థానం పొందినవారికి మూడు వేలు, ద్వితీయ స్థానం పొందినవారికి రెండు వేల రూపాయలు చొప్పున నగదు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు వైస్ ఎంపీపీ లు చొక్కాకుల గోవింద్, శరగడం ఝాన్సీ లక్ష్మి రాణి రాము, సబ్బవరపు నారాయణ మూర్తి,వడ్డాది అప్పల రాజు, యడ్ల నాయుడు, సబ్బవరపు ముత్యాలనాయుడు, బోకం కాసుబాబు, ఉప సర్పంచ్ వనం దేముడుబాబు, బోకం సత్యం నాయుడు,పవన్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ కౌన్సిలర్‌గా సత్యకుమారి



గాజువాక (విజయభాను న్యూస్ ): విశాఖ గోశాల హాస్పిటల్ లో కౌన్సిలర్ గా విధులు నిర్వహిస్తున్న అక్కిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన జె. సత్య కుమారి ఉత్తమ కౌన్సిలర్ గా ఎంపికయ్యారు. ఈ మేరకు విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున చేతుల మీదుగా ఆమె ప్రశంసాపత్రం, ఐదు వేల రూపాయల నగదు బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా సత్య కుమారి మాట్లాడుతూ ఈ పురస్కారంతో తనపై బాధ్యతలు ఇంకా పెరిగాయని తన సేవలను గుర్తించి ఉత్తమ కౌన్సిలర్ గా ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. తమ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఉన్నతాధికారులకు తమ తోటి సిబ్బందికి జిల్లా కలెక్టర్ మల్లికార్జున కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పాడిరైతుల శ్రేయస్సే లక్ష్యంగా హెరిటేజ్ బోనస్ లు

## మేనేజర్ కూండ్రపు శేషు



అచ్యుతాపురం (విజయ భాను న్యూస్) : పాడి రైతుల శ్రేయస్సే లక్ష్యంగా హెరిటేజ్ డెయిరీ బోనస్ లు పంపిణి చేస్తున్నట్లు అచ్యుతాఎ ఁపురం శాఖ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. బుధవారం ఎలమంచిలి మండలం లక్కవరం గ్రామం లో హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న 32 పాడి రైతులకు ఏరువాక బోనస్ 1.65 లక్షలు రూపాయలు మేనేజర్ కూండ్రపు శేషు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న ప్రతి పాడిరైతుకు రాయితీపై కృత్రిమ గర్భధారణకు రూ.50, కృత్రిమ గర్భధారణ (ఆడ దూడ జన్మించుటకు) రూ. 500 కు చేస్తున్నట్లు తెలిపారు . హెరిటేజ్ డెయిరీలో సభ్యత్వం ఉన్న పాడిరైతులకు ఉచిత భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాలసంఘ అధ్యక్షుడు వి.నానాజీ, పాడిరైతులు వి గోవిందరావు, అప్పల రెడ్డి , అప్పారావు, దుర్గి రెడ్డి , కన్నతల్లి తదితర రైతులు పాల్గొన్నారు.



# ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి ఎల్.వై కాంతమ్మ

దేవరాపల్లి (విజయభాను న్యూస్) : స్థానిక తహశీల్దారు కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మండల వ్యవసాయ అధికారి ఎల్.వై కాంతమ్మ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ సంబంధించి ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు.

అదేవిధంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ గ్రామ సహాయకులు అందుబాటులో ఉండాలని, పీఎం కిసాన్ పడని రైతులు ఎవరైనా ఉంటే మీ సేవ కేంద్రంలో బయోమెట్రిక్ వేసి నమోదు చేసుకోవాలని పిఎం కిసాన్ నమోదు చేసుకోవడానికి ఈనెల 31వ తేదీ వరకు గడువు ఉందని ఇది ప్రతి రైతు వినియోగించుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి గ్రామ సచివాలయంలో ప్రతి రైతు భరోసా కేంద్రంలో కూడా కౌలు గుర్తింపు కార్డులు కోసం గ్రామ రెవిన్యూ అధికారి వారిని సంప్రదించాలని తెలిపారు.

కావున ఈ అవకాశాన్ని కౌలు రైతులు వినియోగించుకోవలసిందిగా తెలిపారు.

అదేవిధంగా తహసీల్దార్ ఎం.లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా కౌలు గుర్తింపు కార్డులు నమోదు చేయడం జరుగుతుంద మీ దగ్గర్లో ఉన్న గ్రామ సచివాలయంలో గ్రామ రెవిన్యూ అధికారిని గాని లేదా గ్రామ వ్యవసాయ సహాయకులుని కానీ సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. కిరణ్ కుమార్. వీఆర్వోలు, మండల గ్రామ వ్యవసాయ సహాయకులు, మండల గ్రామ ఉద్యానవన సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత స్వాతంత్ర్య అమరవీరుల స్మారక స్థూపాలు నిర్మించాలి



విశాఖపట్నం ( విజయభాను న్యూస్) : భారత స్వాతంత్ర్య అమర వీరుల స్మారక స్థూపాలు ను దేశం లో అన్ని రాష్ట్రాల్లోనూ, కేంద్ర పాలిత ప్రాంతాల్లోనూ నిర్మించాలని అంకూర్ మహాలంక సొసైటీ అధ్యక్షులు యం. సేనాపతి మంగళవారం పాత్రికేయ సమావేశంలో తెలియజేశారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ రాక్షస పాలనకు వ్యతిరేకంగా ఆనాటి భారతీయులు తమ ఆస్తులమ్మి, రక్తం చిందించి బ్రిటిష్ వారి లాఠీలకు, తూటాలకు, ఉరితాళ్ళకు మూడు కోట్ల పదిహేను లక్షలమంది ప్రాణత్యాగాలు చేసి మనందరికీ స్వేచ్ఛా స్వాతంత్ర్యం ప్రసాదించారు. వారి గుర్తుగా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన అమరవీరుల మట్టితో మొదటి స్థూపాన్ని తెలంగాణా రాష్ట్రంలోని వనపర్తి మండలం అంకూర్ గ్రామంలో 2018 మార్చి 23 వ తేదీన స్థానిక ప్రజలు, మరియు మిత్రులు సహకారంతో నిర్మించామని అలాగే రెండవ స్థూపాన్ని ఆంధ్రప్రదేశ్ లోని విశాఖ నగర సమీపంలోని యారాడ బీచ్ లో నిర్మించ తలపెట్టి ఇప్పటికీ 30 శాతం నిర్మాణం పూర్తి అయ్యిందని మిగిలిన నిర్మాణానికి విశాఖ జిల్లా ప్రజలందరి సహకారం కోరుతున్నామని, సహకారాలు అందజేయాలనుకునేవారు 9866654877 కి సంప్రదించవలసినదిగా విన్నవించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు నాగనబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ సేనాపతి విశాఖ లో తలపెట్టిన ఈ మహా యజ్ఞానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆకాంక్షించారు. అలాగే రంగసాయి నాటక సంఘం అధ్యక్షుడు బాదంగీర్ సాయి మాట్లాడుతూ ప్రజలు, పారిశ్రామిక వేత్తలు, కళా సంస్థల అధినేతలు, కళాకారులు ముందుకు రావాలని కోరారు.

# ప్లాస్టిక్ తో..మానవాళికి ముప్పు..

- ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్..
- పెద్ద ఎత్తున గుడ్డ సంచులు పంపిణీ..



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్లాస్టిక్ తో మానవాళితో పాటు..సకల జీవ రాసులకు.. ముప్పు తప్పదని.. ప్రముఖ సంఘ సేవకులు, స్నేహ జ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ జహీర్ అహ్మద్ హెచ్చరించారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పర్యావరణ పరిరక్షణ కోసం స్నేహ జ్యోతి స్వచ్ఛంద సంస్థ పెద్ద ఎత్తున గుడ్డ సంచులను పంపిణీ చేసింది. ప్లాస్టిక్ అతి వినియోగం వల్ల క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు మానవ మనుగడే లేకుండా చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. మూగ జీవాలు కూడా పాలిథిన్ కవర్లు తిని అకస్మాత్తుగా మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మెలిగి ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రఖ్యాత పిల్లల వైద్య నిపుణులు ముస్తాక్ అహ్మద్, రౌండ్ టేబుల్ 356 సేవా సంస్థ చైర్మన్ మక్సూద్ అహ్మద్ తదితరులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### జీఎస్టీ పెనుభారం

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని ప్రవేశపెట్టడం వెనుక గల ఉద్దేశం ఇప్పుడు పూర్తిగా ప్రజల అనుభవంలోకి వస్తున్నది. బియ్యం, తృణధాన్యాలు, పప్పులు, పాలు, పెరుగు, రొట్టె పిండి వంటి సామాన్యులు ప్రతిరోజూ వాడే ఆహార పదార్థాలపై కూడా పన్ను భారం పడుతున్నది. కొన్నింటిపై జీఎస్టీ పెంచడం వల్ల ఆయా వస్తువుల ధరలు కూడా పెరుగుతున్నాయి. చెంచాలు, గంటెలను కూడా వదలకుండా పన్నులు వడ్డించడం మోదీ ప్రభుత్వ స్వభావాన్ని వెల్లడిచేస్తున్నది. జీఎస్టీ ప్రవేశపెట్టి ఐదేండ్లవుతున్నది. ఈ ఐదేండ్లలో కార్పొరేట్ సంస్థల పన్నులు తగ్గాయి. ప్రజలపై మాత్రం పన్నుల భారం పెరిగింది. ఇప్పటి వరకు జీఎస్టీ పరిధిలో లేని వాటికీ క్రమంగా ఈ పన్నును వర్తింపచేయడం, తక్కువ పన్ను ఉన్న వస్తువులను మరింత ఎక్కువ భారం పడే తరగతిలోకి మార్చడం ఇక ముందు కూడా జరుగుతూనే ఉంటుందనీ, ఈ క్రమంలో ప్రజలపై భారం పెరుగుతూనే ఉంటుందని మోదీ ప్రభుత్వ పోకడను చూస్తే అర్థమవుతుంది.

జీఎస్టీ ద్వారా కేంద్రం చేపట్టిన మరో తిరోగమన చర్య.. రాష్ట్రాల హక్కులను హరించడం. జీఎస్టీ మండలి వ్యవస్థనే కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్నది. దీనివల్ల రాష్ట్రాలు ఆదాయం కోసం కేంద్రం మీద ఆధారపడే పరిస్థితి ఏర్పడినందున సమాఖ్య స్వభావం కూడా దెబ్బతింటున్నది. పైకి ఒకే దేశం, ఒకే పన్ను అంటూ చెబుతున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం చేతిలో ప్రజల, రాష్ట్రాల ప్రయోజనాలకు విఘాతం కలిగించే అస్త్రంగా జీఎస్టీ మారిపోయింది. జీఎస్టీ వల్ల తగ్గే ఆదాయాన్ని భర్తీ చేస్తామని మొదట్లో రాష్ట్రాలకు హామీ ఇచ్చిన కేంద్రం ఆ తరువాత మొండి చేయి చూపించింది. కరోనా కారణంగా సంభవించిన నష్టాన్ని భర్తీచేయాల్సింది పోయి, ఆ మహమ్మారిని దైవకార్యంగా పేర్కొంటూ తప్పించుకుంది. ఈ విధంగా కేంద్రం మాయమాటలతో రాష్ట్రాలకు జరిగిన మోసానికి జీఎస్టీ ఒక సంకేతంగా మారింది. పన్నుల వ్యవస్థను, మొత్తంగా ఆర్థిక నిర్ణయాధికారాలను గుప్పెట పెట్టుకొని కేంద్రం అనుసరిస్తున్న నిరంకుశ విధానం దీర్ఘకాలికంగా ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుంది.

ఆర్థిక నిపుణులతో, రాజకీయ పక్షాలతో, రాష్ట్రాలతో చర్చించి కేం ద్రం నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామిక విధానం. కానీ, మోదీ ఏకపక్ష ధోరణి వల్ల తప్పుడు నిర్ణయాలు జరిగి దేశ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమవుతున్నది. పేదల జీవనం దుర్భరంగా మారుతున్నది. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మూతపడి, నిత్యావసర ధరలు పెరిగి, పట్టణ, గ్రామీణ ప్రజల బతుకు భారంగా మారింది. మున్నెన్నడూ లేనివిధంగా ద్రవ్యోల్బణం రెండంకెలకు చేరుకున్నది. దేశ స్థూలజాతీయోత్పత్తి దారుణంగా పడిపోయింది. నిరుద్యోగం పెరిగిపోయింది. ప్రజల జీవన ప్రమాణాలు, పేదరికం, నిరుద్యోగం, ఆరోగ్యం మొదలు ఏ సూచీ చూసినా ప్రపంచంలో కడగొట్టు దేశంగా భారత్ మిగిలింది. ప్రధాని మోదీ ఇప్పటికైనా కీలకమైన విధాన నిర్ణయాలు తీసుకునే ముందు అన్ని వర్గాలతో చర్చిస్తే ప్రజాస్వామికంగా ఉంటుంది. ప్రజలకు శ్రేయోదాయకంగా మారుతుంది.

## వరద బాధితులకు పులిహోర పంపిణీ

కాట్రేనికోన : కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం అన్నంపల్లి పంచాయతీ చింతపల్లిలంక గ్రామంలో ముంపుకి గురైన వరద బాధితులకు మురమళ్ళ వాస్తవ్యులు ఉండి దత్తు శర్మ ఆర్థిక సహకారముతో సుమారుగా 750 పులిహోర ప్యాకెట్లు చేయించి సమరసత సేవా ఫౌండేషన్ ముమ్మిడివరం సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ బొంతు కనకారావు పర్యవేక్షణలో ఎస్ ఎస్ ఎఫ్ కార్యకర్తలు మరియు గ్రామ యువకులు కలిసి పంపిణీ చేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమానికి స్పందించిన గ్రామస్తులు దాతను మరియు సేవలందిస్తున్నటువంటి ఎస్.ఎస్.ఎఫ్. కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా మహిళా సహ కన్వీనర్ నీలపల్లి నాగవేణి, జిల్లా ధర్మ ప్రచారక్ కొప్పాడి చైతన్య రాజు ఐ.పోలవరం మండల సహ కన్వీనర్ చప్పిడి దానేశ్వరరావు కాట్రేనికోన మండల కన్వీనర్ మట్టా సూరిబాబు. ఉండి కార్తీక్ పితాని శ్రీనివాసరావు యనమదల శ్రీనివాసరావు పిల్లా వేణు లక్కింంచెట్టి చంద్రకళ పాల్గొన్నారు .

# పైలశివ తేజ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు కు మీల్స్ ప్లేట్లు పంపిణీ




పాలకొండ (విజయభాను న్యూస్) : పాలకొండ నియోజకవర్గం డోలమడ గ్రామ పంచాయతీ ప్రాథమిక పాఠశాలలో పైల శివతేజ ఫౌండేషన్ ఆద్వర్యంలో బుధవారం విద్యార్థిని విద్యార్థులు కు సంస్థ వ్యవస్థాపకులు దివాకరరావు మీల్స్ ప్లేట్లు అందజేసారు. సీనియర్ జర్నలిస్ట్ దివాకర్ తన కుమారుడు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన శివ తేజ ఫౌండేషన్ ద్వారా విశాఖపట్నం లో పలు సేవా కార్యక్రమాలు గత ఎనిమిది సంవత్సరాలు గా చేస్తున్నారని తెలిపారు. తన స్వగ్రామం లో ఈ కార్యక్రమం చేయడం ఎంతో తృప్తి నిచ్చిందన్నారు. సుమారు నలబై మంది విద్యార్థులు తోపాటు అంగన్వాడి పిల్లలుకు కూడా మీల్స్ ప్లేట్లు , చాక్లెట్ లు పంచి పెట్టారు . ఈ కార్యక్రమం లో పాఠశాల హెడ్ మాష్టారు , మిడ్డే మీల్ బాద్యులు నీలం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వీధి విక్రయదారులకు స్వావలంబన సంబరాలు

**- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ**




విశాఖపట్నం : "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" లో భాగంగా వీధి విక్రయదారులకు స్వావలంబన సంబరాలు నిర్వహిస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. బుధవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో వీధి విక్రదారులకు స్వావలంబన సంబరాలు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పీఎం స్వానిధి కింద ప్రతి వీధి విక్రయదారులకు వ్యాపారాన్ని వృద్ధి చేసుకొనేందుకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున క్రెడిట్ లో ఋణ సదుపాయం ద్వారా మన జివిఎంసి పరిధిలో 15,200 మందికి ఋణం ఇప్పించడం జరిగిందని తెలిపారు. వీధి వ్యాపారులు, చిరు వ్యాపారస్తులకు మరింత ప్రాధాన్యత ఇస్తూ దేశంలో 125 పట్టణాలలో "స్ట్రీట్ వెండర్స్ ఆత్మ నిర్భయ నిధి" పేరుతో వీధి వ్యాపారస్తులు స్వావలంబన సంబరాలు జరుపుతున్నామన్నారు. మన విశాఖ నగరంలో కూడా జిల్లా కలెక్టర్ అనుమతితో స్వావలంబన సంబరాలు జరుపుతున్నామని తెలిపారు. మన విశాఖపట్నంలో ఈ సంబరాలు ఈ నెల 24వ తేదీ వరకు జరుగుతాయని, అందులో భాగంగా డిజిటల్ లావాదేవీలపై అవగాహన, సామాజిక, ఆర్థిక సర్వేలు మొదలైనవి జరుగుతాయని తెలిపారు. ఈనెల 22వ తేదీన స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో వీధి, చిరు వ్యాపారస్తులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని, 23వ తేదీన రంగోలి, 24వ తేదీన వైఎసార్ సెంట్రల్ పార్క్ వద్ద ప్రభుత్వ బాలికల కళాశాల ఎదురుగా స్వయం సహాయక సంఘాల యొక్క ఉత్పత్తులుతో కూడిన స్టాల్స్, వివిధ వంటకాలతో కూడిన ఫుడ్ ఫెస్టివల్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి నగరంలోని వీధి విక్రయదారులు హాజరుకావాలని కమిషనర్ తెలిపారు.

## కవి సమయం

### ఆడపిల్ల

ఆడపిల్ల పుట్టినప్పుడే 'మైనస్' అన్న పెదవి విరుపులు
ఇవి ఏమీ తెలియని పసిపాప బోసినవ్వులు
యుక్త వయసు రాగానే మగపిల్లల మధ్యకెళ్ళొద్దని
తల్లి చీవాట్లు
చదివింది చాలులే ఆడపిల్లకు చదువెందుకని
తండ్రి అరుపులు
ఉద్యోగం చేసే ఆడవారి పట్ల
తోటివారి ఆకలిచూపులు
మగమహారాయుడిలా ఉద్యోగం చేస్తుందని
చుట్టుపక్కల వాళ్ళ సూటిపోటు మాటలు
అన్ని రంగాల్లో మగవాళ్ళతో
సమానంగా వున్నా
ఆడవాళ్ళకు తప్పలేదు ఈ బాధలు

... కవితా రచన
వైదా ఈశ్వరరావు

## పంచాంగం

మాసం : ఆషాఢ; తిథి : అష్టమి ప.12.12 అశ్విని సా.6.45
ప.వ.2.37ల 4.16 తె.వ.4.46ల

గురువారం
21-07-2022

a **మేషం** : మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు.బంధువులను కలుసు కుంటారు. స్త్రీలకు షాపింగ్‌లోనూ, వాహనం నడుపుతున్న పుడు ఏకాగ్రత ముఖ్యం. రావలసిన ధనం వసూలు విషయంలో శ్రమాధి క్యత, ప్రయాస లెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి.

b **వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహా రాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి.

c **మిధునం** : స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు.

d **కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసు కుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి.

e **సింహం** : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమ వుతుంది. నిరుద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది.

f **కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు.

g **తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది.

h **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సభలు, సమా వేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు.

i **ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శు భదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరు లతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం.

j **మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు.

k **కుంభం** : కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగ స్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయు లకు పనిభారం అధిక మవుతుంది.

L **మీనం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టుబడులకు అనుకూలం. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

# కెప్టెన్ రామారావు జంక్షన్ లో అంతరాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

**- స్మగ్లర్ల ఆట కట్టించేందుకు ప్రత్యేక ఆపరేషన్ - 5 గురు అంతర్రాష్ట్ర డాన్ల గుర్తింపు -80 కె జి ల గంజాయి ,1 ద్విచక్ర వాహనం , 5 సెల్ ఫోన్ లు స్వాధీనం ..**



విశాఖపట్నం (విజయభాను న్యూస్): రాష్ట్రంలో గంజాయి మాఫియాను కూకూటి వేళ్లతో పెకలించి వేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. ప్రధానంగా ఇతర రాష్ట్రాల్లో ఉంటూ మన రాష్ట్రంలో గంజాయి దందాను శాసిస్తున్న స్మగ్లర్లకు చెక్ పెట్టేందుకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) సిద్ధమైంది. ఆంధ్ర%--%ఒడిశా సరిహద్దుల్లో (ఏవోబీలో) 8 వేల ఎకరాలకుపైగా గంజాయి సాగును సెబ్ ధ్వంసం చేసింది. ఇప్పుడు అంతర్రాష్ట్ర స్మగ్లర్ల ఆట కట్టించేందుకు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. అందుకోసం అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల జాబితాను రూపొందించింది. ఆ రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూ కార్యాచరణకు ఉపక్రమించింది. అత్యంత కీలకమైన ఈ ఆపరేషన్ కోసం స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరోను ప్రభుత్వం నియమిచ్చింది .ఈ మేరకు బుధవారం విశాఖపట్నం జిల్లా జీవీఎంసీ పరిధిలో లో గల కెప్టెన్ రామారావు జంక్షన్ , జ్యోతి దియేటర్ వద్ద సీ హెచ్ .శ్రీకాంత్ కమిషనర్ ఆఫ్ పోలీస్ విశాఖపట్నం జిల్లా వారు మరియు బి శ్రీనివాసరావు, జాయింట్ డైరెక్టర్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎన్ ఫోర్స్ మెంట్ సూపరింటెండెంట్ డి టి ఎఫ్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అయిన బి శ్రీనాథుడు వారి అధ్వర్యంలో డీ టి ఎఫ్ ఇన్స్పెక్టర్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, కె సురేష్ ,సబ్ ఇన్సపెక్టర్ , కె అనిల్ కుమార్ సిబ్బంది,

స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్, విశాఖపట్నం-I ఇన్స్పెక్టర్ మరియు వారి సిబ్బంది తో కలసి కెప్టెన్ రామారావు జంక్షన్ వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు . ఈ తనికీల్లో భాగముగా 5 గురు వ్యక్తులు,ఒక ద్విచక్ర వాహనం తో పాటు 80 కేజీల గంజాయి తో పట్టుబడ్డారు .వారిలో ఢిల్లీ ప్రాంతానికి చెందిన అజీమ్ (24 )వసీం ఆబ్బాసి(33) ఉత్తరప్రదేశ్ రాష్టానికి చెందిన బషీం (26)సోను (24)మరియు అనకాపల్లి జిల్లాకు చెందిన రోలుగుంట మండలం బలిజిపాలేం గ్రామానికి చెందిన కోడి రమణ (23) 5 గురు వ్యక్తులు గా గుర్తించారు . పట్టుబడిన గంజాయిని రోలుగుంట మండలం ఎం కే పట్నం కి చెందిన మర్రి లక్ష్మణ మూర్తి వద్ద నుంచి విశాఖపట్నం మీదగా ఢిల్లీ కి తరలిస్తూ న్నారని సిబ్బంది తెలిపారు .పట్టుబడినవారి నుంచి 80 కేజీల గంజాయి తో పాటు ఒక ద్విచక్ర వాహనం( హొండా షైన్)మరియు 5 సెల్ ఫోన్లు ను స్వాదీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసి సబ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ -1 కి తరలించారు .ఈ తనిఖీల్లో పాలొన్న అధికారులకు సిబ్బందికి పోలిస్ కమిసనర్ సీ హెచ్ శ్రీకాంత్ ,ఎస్ ఈ బి జాయింట్ డైరెక్టర్ బి శ్రీనివాసరావు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు .

# సమస్యలు పై రాజీలేని పోరాటం

## వైఎస్సార్ ఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : ప్రజా రవాణా ఉద్యోగుల సమస్యలు పై రాజీలేని పోరాటం చేస్తామని వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఎస్.వి.టి హెూటల్ నందు ప్రధమ మహాసభ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి జి.పి.రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ మహాసభ లో జిల్లా నూతన కమిటీ ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షుడు గా ఎస్.వి.రావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు గా ఎల్.ఎస్.రావు, ఉపాధ్యక్షుడు గా ఆర్.జె.రాజు, కార్యదర్శిగా ఎ.వి.వి.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి గా డి.సొంబాబు, సహాయ కార్యదర్శి గా రాజులు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా యల్లా రావు, ప్రచార కార్యదర్శిగా అప్పలరెడ్డి, కోశాధికారి గా ఎస్.ఎ.రావులను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల పక్షన ప్రభుత్వం, యాజమాన్యం తో రాజీలేని పోరాటం చేస్తున్నామని చెప్పారు. అధికార యంత్రాం గం తో సయోధ్య గా ఉంటూనే ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. పీఆర్సీ పే ఫిక్సకేషన్ జి.ఓలు త్వరితగతిన రావడానికి తమ సంఘం చేసిన కృషి అని చెప్పారు. అయితే చిన్న, చిన్న ఇబ్బందులు ఉన్నాయని వాటిని కూడా పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే జిల్లా పరంగా అనేక అపరిష్కృత సమస్యలు ఉన్నా యని, ముఖ్యంగా సినియార్టీ సమస్యలు, ప్రధాన కార్యా లయం అనుమతి లేకుండా అక్రమంగా ఓ.డీలు ఇస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, దాని వలన అర్హులైన వారికి పదోన్నతులు రావడం లేదని, అలాగే వాస్తవ ఉద్యోగులను ఎక్సెస్ పేరుతో బదిలీలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై ఎం.డి గారికి త్వరలో వినతి పత్రం ఇవ్వనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శిలు కళ్యాణ్, అప్పారావు, ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎస్.వి.రావు, జిల్లా లో గల వివిధ డిపోల్లో అధ్యక్ష, కార్య దర్శిలు, నాయకులు, ఉద్యోగులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవత్వం మరిచిన ఓ కసాయి తల్లి



అనంతగిరి, విజయబాను న్యూస్ : అనంతగిరి మండ లం కోనాపురం పంచాయతీ చప్పాడి గ్రామ సమీపంలో గల మలుపు వద్ద ముళ్ళ పొదల్లో అప్పుడే పుట్టిన ఒక పసికందు పశువుల కాపరు లకు దర్శనం ఇచ్చింది. ఒక్కసారి తల్లి అప్పుడే పుట్టిన బిడ్డను తుప్పల్లో వదిలేసి వెళ్లిపోయింది. పక్కనే పశువులు కాస్తున్న కొందరు వ్యక్తులు పసికందు ఏడుపు గుర్తించి అక్కడకు చేరుకొని బయటకు తీసు కొచ్చారు. వెంటనే 108 డాక్టర్లకు సంప్రదించి ప్రధమ చికిత్స చేయించారు. డాక్టర్లు పసికందు పుట్టి సుమారుగా 24 గంటలు గడుస్తుందని తెలియజేశారు. ఆ పరిసర ప్రాంతాల్లో గల ప్రజలందరూ ఒక్కసారిగా హృదయ విధారక ఘటన చూసి చలించిపోయారు. గ్రామస్తులందరూ కలిసి స్థానిక ఏఎన్ఎం సాయంతో అనంతగిరి ఏరియా ఆసుపత్రికి తరలిం చారు. పసికం దు తల్లి ఎక్కడున్నా వచ్చి తన బిడ్డను తీసుకుని వెళ్లవలసిందిగా రామ్మూర్తి, సత్యారావు కోరుతున్నారు.

### డిగ్రీ పరీక్ష ఫలితాలులో శ్రీ కృష్ణ కళాశాల విద్యార్థులు ప్రతిభ

భీమునిపట్నం: ఆంధ్రా యూనివర్సిటీ విడుదల చేసిన మొదటి సంవత్సర,మొదటి సెమిస్టరు పరీక్ష ఫలితాలలో తగరపువలస శ్రీకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారనీ ప్రిన్సిపాల్ జె.సతీష్ కుమార్ తెలిపారు. బిఎస్సీ ,ఎంపిసి గ్రూప్ న కు చెందిన సి.హెచ్ కుసుమ 9.52, బి.గాయిత్రి కు 9.44 మార్కులు,బి. లోహితకు 9.40 మార్కులు వచ్చాయనీ ప్రిన్సిపాల్ జె.సతీష్ కుమార్ తెలి పారు. అంతే కాకుండా 9% పైగా10 మందికి, 8% పైగా 40 మంది సాధించి ఆంధ్రాయూనివర్సిటీ లో 90 శాతం ఉత్తీర్ణత సాధించారనీ చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థుల ను శ్రీ కృష్ణా డిగ్రీ కళాశాల చైర్మన్ బి. నరసింగరావు ప్రత్యేకంగా వారిని అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ శ్రీ కృష్ణ డిగ్రీ కళాశాలలో భీమిలి మండలానికె ప్రదమ స్థానం రావడం చాలా ఆనందంగా ఉందనీ తెలిపారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకుని అత్యధిక మార్కులు సంపాదించుకున్నారనీ చెప్పారు. ఇక్కడ చదివిన విద్యార్థులు క్రమశిక్షణ తో ఉంటారనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కె. చిట్టిరెడ్డి, అధ్యాపకులు ఐ. రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పునాదులుకే పరిమితమైన

# ఎగువశోభ సచివాలయ భవనాలు

- సచివాలయ భవనాలు వేగవంతం నిర్మించాలి
- జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాంగి,శాంతిరావు డిమాండ్





అనంతగిరి, విజయభాను న్యూస్ : పునాదులకే పరిమితమైన ఎగువ శోభ గ్రామ సచి వాలయ భవనం, రైతు భరోసా కేంద్రం.. జగన్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్స రాలు గడిచినప్పటికీ సచివాలయ భవనం మాత్రం అందుబాటులో రావడం లేదని పునాదులు కే పరిమితమై ఉండిపోవడంతో సచివాలయ వ్యవస్థ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలాగే సచివాలయానికి వచ్చిన గిరిజన ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాంగి, శాంతి రావు, డిమాండ్ చేశారు తక్షణమే సచివాలయం పనులు మొదలు పెట్టాలని లేని ఎడల కాంగ్రెస్ పార్టీ భారీ ఎత్తున ర్యాలీ చేపట్టి గిరిజనులకు అండగా నిలుస్తుందని అలాగే తూతూమంత్రంగా నాణ్యత లేని విధంగా నిర్మిస్తే మాత్రం కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయానికి లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతూ ఉంటే ఇక్కడ అధికారుల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన డిమాండ్ చేశారు.

సచివాలయం భవనాలు అందు బాటులోకి వస్తే గిరిజనులకు మెరుగైన సేవలు అందించడానికి వీలుంటుందని ఆయన తెలిపారు.. ఇప్పటికైనా అధికారులు స్పందించి సచివాలయం భవనం, రైతు భరోసా కేంద్రాలు వేగవంతంగా నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు..

# పాడిరైతుల శ్రేయస్సే లక్ష్యంగా హెరిటేజ్ బోనస్ లు

## మేనేజర్ కూండ్రపు శేషు



అచ్యుతాపురం (విజయ భాను న్యూస్) : పాడి రైతుల శ్రేయస్సే లక్ష్యంగా హెరిటేజ్ డెయిరీ బోనస్ లు పంపిణి చేస్తున్నట్లు అచ్యుతాం పురం శాఖ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. బుధవారం ఎలమంచిలి మండలం లక్కవరం గ్రామం లో హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న 32 పాడి రైతులకు ఏరువాక బోనస్ 1.65 లక్షలు రూపాయలు మేనేజర్ కూండ్రపు శేషు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న ప్రతి పాడిరైతుకు రాయితీపై కృత్రిమ గర్భధారణకు రూ.50, కృత్రిమ గర్భధారణ (ఆడ దూడ జన్మించుటకు) రూ. 500 కు చేస్తున్నట్లు తెలిపారు . హెరిటేజ్ డెయిరీలో సభ్యత్వం ఉన్న పాడిరైతులకు ఉచిత భీమా సౌకర్యం కల్పిస్తు న్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాలసంఘ అధ్యక్షుడు వి.నానాజీ, పాడిరైతులు వి గోవిందరావు, అప్పల రెడ్డి , అప్పారావు, దుర్గి రెడ్డి , కన్నతల్లి తదితర రైతులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను పారదర్శకంగా నిర్వహించాలి



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : ఉపాధి పనులను పారదర్శకంగా నిర్వహిం చడంలో మెట్ ల పాత్ర అత్యంత కీలకమని ఉపాధిహామీ ఎపిఓ డి.చంద్రకళ అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా మెట్ లుకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్లు విధులపై అవగాహన కల్పించారు. ప్రతి పులికి 257 రూపాయలు కూలి గిట్టుబాటు అయ్యే మార్కింగ్ చేసి పని కల్పించాలన్నారు. ప్రతిరోజు మాస్టర్ వేశాక ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా ఉదయం ఎనిమిది గంటలకు, 11 గంటలకు ఫోటో తీసి అప్లోడ్ చేయాలి అన్నారు. తద్వారా మీట్లకు కూలీల సంఖ్య ఆధారంగా 5 నుంచి 7 వరకు మీట్లకు అలవెన్స్ రూపంలో అందుతుంద న్నారు. ప్రతి రోజు జాబ్ కార్డులు హాజరు నమోదు చేసి అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి శు క్రవారం గ్రామాలలో రోజు గార్ దివా సమావేశం నిర్వహించే కూలీల నుంచి సమస్యలు తెలుసుకుని 257 రూపాయలు కూలి గిట్టుబాటు అయ్యే మార్కింగ్ చేసి పని అప్పగించారు.

ఈ సమస్యలను వీఆర్పీల ద్వారా మండల స్థాయిలో ప్రతి బుధవారం నిర్వహించిన సమావేశంలో ప్రస్తావించారు. ఈ సమావేశంలో ఉపాధిహామీ ఈ సి కే. శ్రీను, టెక్నికల్ అసిస్టెంట్లు డి. ప్రసాద్, గోవిందా తదితరులు పాల్గొన్నారు.

### హాట్ అండ్ కోల్డ్ వాటర్ డిస్పెన్సర్ లు అందజేత




భీమునిపట్నం: భీమిలీ మండలం చిప్పాడ లో ఉన్న ధివిస్ యాజమాన్యం వారు ఇరవై రెండు వేలు విలువ గల రెండు హాట్ అండ్ కోల్డ్ వాటర్ డిస్పెన్సర్ లను ఆనందపురం విద్యుత్ ఆఫీస్ ఏ ఈ సురేష్ కుమార్ కి దివిస్ జీ ఎం వై ఎస్ కోటేశ్వర రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ మేనేజర్ డి సురేష్ కుమార్ ,శేఖర్ బాబు, విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోని కొండవీధి మండల పరిషత్

# ఎలిమెంటరీ పాఠశాల విలీనం వెంటనే రద్దు చేయాలని సీపీఎం డిమాండ్



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభాను న్యూస్) మండల కేంద్రంలో కొండవీది కి చెందిన (ఎమ్.పిపి.ఈ,ఎస్) పాఠశాల ను సీపీఎం రాష్ట్రాకార్యదర్శి వర్గ సభ్యుడు కిల్లోసురేంద్ర బుధవారం పర్య టించి పరిశీలించారు కొండవీది ప్రయిమరీ పాఠశాల లో సుమారు 60 మంది గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఒకటి నుండి ఐదవ తరగతి వరకు గిరిజన పిల్లలు చదువు కుంటున్నారు ఇటీవల రాష్ట్రప్రభుత్వం కొండ వీది పాఠశాల ను విలీనం చేస్తు ఉత్తర్వులు జారీచేసింది కొండవీది స్కూల్ నుండి 3,4,5 తరగతులను అరకువేలి ప్రభుత్వ హైస్కూల్ నందు విలీనం సేస్తుంది అరకువేలి మండలంలోని కంఠబౌన్సుగుడా, కొండవీధికి చెందిన మండల పరిషత్తు ప్రయిమరి స్కూల్స్ విలీనం సెయ్యడాన్ని సీపీఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుదని ఏజెన్సీలో ని 15 స్కూల్స్ విలీనం సేస్తుందని తక్షణమే ప్రభుత్వం పాఠశాల విలీనం చెయ్యకుండ నిలుపుదల సెయ్యాలని సీపీఎం పార్టీ డిమాండ్ సేస్తుందనారు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల ఎత్తివేసి ఉధ్యాయు లకు తగ్గించేందుకు, కొత్తఉపాధ్యాయ పోస్టులు తియ్యకుండ సేస్తు విలీన ప్రక్రియ మొదలు పెట్టిందని విమర్శించారు

ఏజెన్సీలో అక్షరాస్యత తక్కువ ఉన్న పరిస్థితిలో పాఠశాల అవసరం ఉన్న చోట్ల స్కూల్స్ మంజూరు చెయ్యకుండా, టీచర్స్ పోస్టులు భర్తీ చెయ్యకుండ ప్రభుత్వం స్కూల్స్ విలీనం చెయ్యడం వలన గిరిజన విద్యాభివృద్ధికి తీవ్రమైన ఆటంకం కలుగు తుందని తక్షణమే ఏజెన్సీ లోని స్కూల్స్ విలీనం పక్రియ వెంటనే నిలుపుదల సెయ్యాలని సీపీఎం డిమాండ్ సేస్తుంద నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కె.రామారావు.పెదలబుడు పంచా యతీ సీపీఎం నాయకుడు కె.జగన్నాథం, విద్యార్థులు తల్లిదండ్రులు కె.జ్యోతి, కె.శాంతికుమారి పాల్గొన్నారు.

# గరిగుడ్డి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ పున్నమ్మ

## నాణ్యత లోపిస్తే బిల్లులు నిలిపివేస్తామని గుత్తే దారుడికి సర్పంచ్ పున్నమ్మ హెచ్చరిక



అనంతగిరి, విజయభాను న్యూస్, : అనంతగిరి మండలం కొండిబ పంచాయతీ గరిగుడ్డి గ్రామానికి సి.సి రోడ్డు మంజూ రయ్యిన విషయం తెలిసిందే. బుధవారం నాడు పంచాయతీ సర్పంచ్ పున్నమ్మ గ్రామ సచివాలయ సిబ్బంది మరియు గుత్తే దారుడు సమక్షంలో పనులు సాంప్రదాయ బద్దంగా కొబ్బరి కాయ కొట్టి ప్రారంభోత్సవం చేశారు. సంబంధిత గ్రామ వార్డు మెంబర్లు కొండమ్మ ,శ్యామ్సన్, రాజు ,ఇంజినీరింగ్ అసిస్టెంట్ నాగేష్,మహిళ పోలీస్ లక్ష్మీ పాల్గొన్నారు.

స్థానిక సర్పంచ్ పి. పున్నమ్మ మాట్లాడుతూ ఈ రోడ్డు క్యాన్సల్ అయిపోయి ఉండింది అధికారులకు అనేకసార్లు విన్నవించి తిరిగి నిధులు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. కేవలం 10 రోజుల్లోనే రోడ్డు వేసి అందుబాటులో తీసుకు రావాలని గుత్తే దారున్ని సర్పంచ్ ఆదేశించడం జరిగింది.

నాణ్యతలో రాజీ పడితే బిల్లులు చెల్లింపులు నిలిపివేస్తామని చెప్పారు. గ్రామ పెద్ద మల్లు నాయుడు, మాట్లాడుతూ సర్పంచ్ గారికి గ్రామస్తులు రుణపడి ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు తెలుగుదేశం పార్టీ, కార్యకర్తలు రాజు(అప్పన్న) ,వాలంటీర్లు బాబ్జి, జయ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో

# కార్మిక కుటుంబాలు ఉంటున్న ఇల్లు వారికే కేటాయించి పట్టాలు ఇవ్వాలి



భీమునిపట్నం: చిట్టివలస జూట్ మిల్లు కోటర్స్ లో నివాసం ఉంటున్న కార్మిక కుటుంబాలకు సొంతం చేయాలని చిట్టివలస జూట్ మిల్ క్వార్టర్స్ లో 40 50 సంవత్సరాల నుంచి కార్మిక కుటుంబాల నివాసం ఉంటున్నాయని చట్టప్రకారం 25 సంవత్సరాలు ప్రభుత్వ స్థలంలో నివాసం ఉంటే చట్టప్రకారం వారికే చెందుతుందని కాబట్టి చిట్టివలస జూట్ మిల్లు క్వార్టర్స్లో నివాసం ఉంటున్న వారికి ఎవరు ఉంటున్న ఇల్లు వారికే కేటాయించి పట్టాలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో భీమిలి ఆర్ డి ఓ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్. విశ్వనాథన్ కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక కుటుంబాలు నీ ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ ఇప్పటికే చాలావరకు కార్మికులు కార్మిక కుటుం బాలు నష్టపోయాయని కనీసం ఇప్పటికైనా ప్రభుత్వ భూమి కాబట్టి ఉన్న క్వార్టర్స్లో నివాసం ఉంటున్న కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నర్సింగరావు ఎస్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి సవాళ్లకు జనసైనికులు సై



మధురవాడ (విజయభాను న్యూస్) : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై 6 వార్డు వైసీపీ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని మధురవాడ జనసైనికులు డిమాండ్ చేశారు. బుధవారం 8వార్డు పరిధి ఎండాడ లో పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో 5, 6, 7, 8 జనసైనికులు ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా వీర మహిళా పోతిన అనురాధ మాట్లాడుతూ మేము వార్డులోని అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే సమాధానం చెప్పలేక వైసిపి నాయకులు తమ అధినేతను కించపరుస్తూ మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు, 6వ వార్డు లో కార్పొరేటర్ కనబడడం లేదని రోడ్లు, డ్రైన్లు అధ్వాన్నంగా మారినా పట్టించుకునే నాధుడే లేడని అన్నారు. వైసిపి వార్డు నాయకులు స్థాయి మరచి తమ అధినేత పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. 6వార్డు జనసేన నాయకులు సంతోష్ నాయుడు మాట్లాడుతూ ఈ మూడేళ్లలో వార్డులోని రహదారులకు శంకుస్థాపనలు తప్ప ఎక్కడ ఒక్కటి కూడా నిర్మించలేదని, అదేవిధంగా పాడైపోయిన రహదారులకు మరమ్మతులు సైతం చేయలేని పరిస్థితి అని అన్నారు. తమ నాయకుడు పిలుపు మేరకే గుడ్ మార్నింగ్ సీఎం సార్ అని కార్యక్రమం ద్వారా రహదారిపై ప్రజలు పడుతున్న కష్టాలను కళ్లకు కట్టే విధంగా తెలియజేశామని అన్నారు. తమ అధినేతను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను వైసీపీ నేతలు వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేని ఎడల పరిణామాలు తీవ్ర స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా అభివృద్ధి పై బహిరంగ చర్చకు ఎప్పుడైనా తాము సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగోతి నరసింహనాయుడు, శేఖర్ శ్రీనివాస్, చిట్టిబాబు, జగ్గు పిల్లి నాని, చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

### గవర్నర్ పర్యటించిన ప్రాంతాలలో

# భద్రతా లోపం స్పష్టంగా కనిపించింది

### యానాం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్



యానాం (విజయభాను న్యూస్) : కేంద్రపాలిత ప్రాంతం యానం నియోజవర్గంలో మంగళవారం నాడు జరిగిన పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ సౌందర్య రాజ తమిళ్ సై యానం లో పర్యటించారు. ఇందులో భాగంగానే లెఫ్టినెంట్ గవర్నర్ పర్యటించాల్సిన ప్రాంతాలలో వెళ్లేందుకు రోడ్డు మార్గాన భద్రతా వైఫల్యం స్పష్టంగా కనిపించిందని యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ స్పందించారు. యానం పట్టణమంతా ఇప్పుడు లేని విధంగా వరదలు ముంచెత్తాయిఅని ఇటువంటి పరిస్థితుల్లో గవర్నర్ పర్యటన ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని ఆమె పర్యటన భగ్నం చేయాలని, కొన్ని దుష్టశక్తులు చూశారని, అయినప్పటికీ తమ కార్యకర్తలు ,అభిమానులు సమన్యాయం పాటిస్తూ పర్యటన సజావుగా సాగేలా చూశారన్నారు గొల్లపల్లి అన్నారు. తమ కార్యకర్తలను అత్యంత దారుణంగా గాయపరచి దాడి చేశారని మీడియాకు ఆధారాలతో సాక్షిగా తెలియజేశారు. జరిగిన సంఘటనకు దీనికి పూర్తిగా బాధ్యత పోలీసులు వహించాలని గొల్లపల్లి మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. ఇప్పటికే జరిగిన సంఘటనలను పుదుచ్చేరి ఇంటలిజెన్స్ రిపోర్టు వెళ్లిందని ఆయన అన్నారు. మాజీ మంత్రి మల్లాడివరద బాధితుల కోసం తన సామాజిక వర్గం బోట్లను తిప్పకుండా సహాయక చర్యలు అడ్డుకున్నారని, అయినప్పటికీ ఎక్కడా నిరుత్సాహ పడకుండా, నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకుసహాయక చర్యలు నిరంతరం అందించామని, ఆపద వేళవారికి అండగా నిలిచానని ఆయన మీడియాకు తెలిపారు.

# 40 లక్షలతో రోడ్ల మరమ్మతులు

**- నాడు - నేడు అంటూ ఫోటో ఎగ్జిబిషన్ చేసి చూపించారు**

**- సందేహాలు ఉంటే తెలపాలన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి**



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం (విజయభాను న్యూస్) : ప్రజలు ప్రస్తుతం పట్టణంలో ఎటువంటి ఇబ్బందులు పడకుండా ముందుగానే సుమారు 40 లక్షల రూపాయలతో పట్టణంలో సుమారు 24 పనులను 54 చోట్ల రోడ్ల మరమ్మతులు చేయడం జరిగిందని నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి తెలియజేశారు. దీనికి సంబంధించి బుధవారం పాత మున్సిపల్ కార్యాలయంలోని ఫొటో ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని చేసి చూపించారు మరమ్మత్తులు జరగకముందు రోడ్డు ఎలా ఉంది, మరమ్మతులు చేసిన తర్వాత ఎలా ఉంది అనే విషయాన్ని అందరికీ తెలిసే విధంగా ఫొటో ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ చొరవతో ఈ పనులను చేశామని ఆమె అన్నారు.

ఎక్కడైనా ఏ వార్డులోనైనా ఇంకా మరమ్మతులు చేయాల్సినవి ఉంటే తమకు తెలియజేయాల్సిందిగా ఆమె కోరారు. సచివాలయం ద్వారా గాని, నేరుగా గాని, విషయాన్ని తెలియజేయవచ్చునని ఆమె అన్నారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు కౌన్సిల్ సభ్యులు వైఎస్ఆర్సిపి నాయకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## సత్యదేవునికి రూ.60,000/- విలువగల పట్టు వస్త్రములు సమర్పణ



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఈ నెల 30వ తేదీన శ్రీ స్వామివారి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శ్రీ స్వామి,అమ్మవార్లకు విశాఖపట్నం వాస్తవ్యులు శ్రీరామ్ తేజ్ శర్మ సుమారు రూ.60,000/- విలువ గల 14 చీరలు,13 పంచెలు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్.వి.సత్యనారాయణ మూర్తి,ఛైర్మన్ ఐ.వి.రోహిత్ లకు సమర్పించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్,పిఆర్వో విభాగం సూపరింటెండెంట్ ఐ.వి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో అక్రమ కట్టడాలు కూల్చివేత



పరవాడ (విజయభాను న్యూస్) : మండల కేంద్రమైన పరవాడ సర్వే నెంబర్ 11 ప్రభుత్వభూమిలో జరుగుతున్న అక్రమ కట్టడాన్ని స్థానిక విఆర్వో వెంకటేశ్వరావు బుధవారం తన సిబ్బందితో వెళ్ళి అడ్డుకున్నారు. అక్రమంగా ప్రభుత్వస్థలంలో నిర్మిస్తున్న ఇండ్లను గుర్తించి ఇండ్లు నిర్మాణాన్ని కూల్చివేసారు. ప్రభుత్వ స్థలాన్ని అక్రమించి ఎవరైనా నిర్మాణాలు చేపడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు అని విఆర్వో వెంకటేశ్వరావు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## అనాధికారక కట్టడాలుకు కేరాఫ్ గా 85వ వార్డు ప్రభుత్వ అదాయానికి భారీగా గండి



పరవాడ (విజయభాను న్యూస్) : జివిఎంసి 85వ వార్డు లంకెలపాలెం హైవే పక్కన అనాధికారక కట్టడాలుకు కేరాఫ్ గా నిలిచింది. హైవే పక్కన గల ఒకదాబా యాజమాని దర్జాగా పాత షెడ్ ను అనుకొని కొత్తగా నూతన షెడ్ నిర్మిస్తుంటే అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహరి స్తున్నారు పలువురు విమర్శి స్తున్నారు. ఇప్పటికైనా అదికారులు స్పందించి అనాధికారక కట్టడాలుకు అడ్డుకట్టవేసి సర్కార్ అదాయాన్ని కాపాడాలానీ స్థానికులు కోరుతున్నారు. ఈఅనాధికారక కట్టడంపై స్థానిక సచివాలయ 85వవార్డు సెక్రెటరీని వివరణ కోరగా విచారణ చేపట్టిచర్యలు తీసుకుంటామని తెలిపారు.

# దాతల సహకారంతోనే దేవాలయాలు అభివృద్ధి

**- భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యం**

**- సంపంగి శ్రీనివాసరావు రూ.16 లక్షలు తన సొంత నిధులతో గోవుల సంరక్షణకు నూతన షెడ్డు నిర్మాణానికి భూమి పూజ**



సింహాచలం(విజయభాను న్యూస్): దాతల సహకారం, వారి భాగస్వామ్యంతోనే దేవాలయాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతాయని సింహాచలం ఆలయ ఈవో ఎంవీ సూర్య కళ అన్నారు. సింహాచలము దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు సంపంగి శ్రీనివాసరావు సుమారు రూ.16 లక్షలు తన సొంత నిధులతో గోవుల సంరక్షణకు నూతన గోశాలలో షెడ్డు నిర్మాణానికి ముందుకు వచ్చారు. బుదవారం ఈఓ సూర్య కళ ధర్మకర్తల మండలి సభ్యులతో కలిసి ఈ షెడ్ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు.. ఈ సందర్భంగా ఆలయ ఈవో సూర్య కళ మాట్లాడుతూ గోవుల సంరక్షణకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు.. గోశాలలో మరిన్ని ప్రాంతాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నట్లు ఈఓ చెప్పారు... సింహాద్రి నాధుని దర్శించడానికి వచ్చే భక్తులకు పూర్తి సదుపాయాలు కల్పించే దిశగాధర్మ కర్తల మండలితో కలిసి కృషి చేస్తున్నట్లు వివరించారు. షెడ్ నిర్మాణ దాత, ధర్మకర్తల మండలి సభ్యులు సంపెంగ శ్రీనివాసరావు మాట్లాడుతూ

గో సంరక్షణ లో తాను భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు.. ఇక్కడ షెడ్ నిర్మాణానికి తాను ముందుకు రాగానే ధర్మకర్తల మండలి సభ్యులు ,ఈవో కూడా సానుకూలంగా స్పందించి తగిన అనుమతి ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి ఆశయసాధనకు తగ్గట్లుగా తాను పని చేస్తానన్నారు. త్వరలోనే ఈ పనులు పూర్తి చేస్తామన్నారు... అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సింహగిరిపై తక్షణమే తిరునామాలు ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాకుండా అప్పన్న సోదరి పైడితల్లమ్మ ఆలయం అభివృద్ధికి రూ 50 లక్షలు మంజూరు చేయడంతో పాటు పలు అనుబంధ ఆలయాల అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేసి తక్షణమే పనులు చేపట్టాలని శ్రీను బాబు ఆకాంక్షించారు. ఇందుకు ఈవో సానుకూలంగా స్పందించారు త్వరలోనే సింహగిరిపై తిరునామాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.. ఈ కార్యక్రమంలో అర్చక వర్గాలతో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు దినేష్ రాజు , సతీష్, ఎం.రాజేశ్వరి శ్రీ దేవీ వర్మ,డి రామలక్ష్మి, ఆహ్వానితులు చందు యాదవ్, ఏఈఒలు నక్కాన ఆనంద్ కుమార్, రమణమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రాజు డిఈ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.. ముందు వీరంతా భూమి పూజ చేసారు.

## స్టీల్ ప్లాంట్ సేవలు అభినందనీయం

### పి.బోనంగి సర్పంచ్ కల్పనా రాజశేఖర్



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలము పి.బోనంగి పంచాయితీ పరిధిలో గల రైతులుకు స్టీల్ ప్లాంట్ వారి సహకారముతో మొక్కలును పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండారు కల్పనా రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హజరై అమె చేతులు మీదగా పంపిణీ చేసారు.అనంతరము సర్పంచ్ మాట్లడుతూ స్టీల్ ప్లాంట్ సేవలు అభినందనీయమనీ కొనియాడారు..మొక్కలును తీసుకున్న రైతులు అనందం హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో డిజిఎం లాలు ,సినియర్ మేనేజర్ వర్మ, (వి ఎస్ పి ఇ సి ఎస్ )ప్రెసిడెంట్ జగదీష్ ,వైస్ ప్రెసిడెంట్ అకుల నూకరాజు, మాజీ ఎంపిటిసి డెక్క శ్రీనువాసురావు,సెక్రెటరీ గంట్ల నాగబాబు ,పైల అప్పారావు మరియు గ్రామ వాలెంటర్లీ తథితర్లు పాల్గోన్నారు.

### 29వ వార్డులో ఇంటి పట్టాలు పంపిణీ చేసిన వార్డు కార్పోరేటర్ ఉరికిటి నారాయణ రావు

విశాఖపట్నం, నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో బాగంగా దక్షిణ నియోజకవర్గ పరిధి 29వ వార్డులో లబ్ధిదారులకు లిచ29వ వార్డు కార్పొరేటర్ ఉరికిటి నారాయణ రావు లి ఆధ్వర్యంలో దండుబజార్ సచివాలయంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లికార్పొరేటర్ ఉరికిటి నారాయణ రావులి మాట్లాడుతూ ప్రతి అక్క చెల్లెమ్మలకి సొంత ఇంటి కల నిజం చేయాలని దృఢసంకల్పంతో మన ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని ఆశయంతో ఇంటిపట్టా అందజేయడం జరుగుతుందని అలాగే వార్డులో ప్రతి ఏరియాలోకి వెళ్లి ప్రతి లబ్ధిదారునికి అందజేయడం జరుగుతుందని అన్నారు.

# గురువయ్య మా పాఠశాలకు నాడు నేడు వర్తించదా...?

**- వర్షం పడితే భయాందోళనలలో విద్యార్థులు....! - ప్రమాదకర పరిస్థితుల్లో పాఠశాల**



అల్లూరి జిల్లా.విజయభాను.పాడేరు. అల్లూరి సీతారామరాజు జిల్లా జిమాడుగుల మండలం పంజరి పంచాయతీ గ్రామంలో ఎంపీయుపి పాఠశాల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది వర్షం పడితే పై కప్పు పెచ్చులూడి ప్రమాదకరంగా మారింది ఈ పాఠశాలకు చుట్టుపక్కల గిరిజన పల్లెల నుంచి 50 మంది విద్యార్థిని విద్యార్థులు పాఠశాలకు చదువు నిమిత్తం వస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాడు నేడు పనులు చేపట్టడం జరిగింది అయితే వంజారి పంచాయితీలో నాడు నేడు వర్తించదు అన్నట్టుగా ఈ ప్రభుత్వ పాఠశాల తయారయింది. విద్యార్థినిలు తల్లితండ్రులు ఉపాధ్యాయులు ఉన్నత స్థాయి అధికారులకు మొరపెట్టుకున్న వాళ్ల చెవికి ఏమి వినపడినట్లు వదిలేయడం చాలా దుర్మార్గం. ఈ పాఠశాల విషయంపై తల్లితండ్రులు చాలాసార్లు ప్రజాప్రతినిధులకు అధికారుల వద్ద వారి గోడు విన్నవించుకోవడం అయింది అయితే స్థానిక ఎంఈఓ స్పందించకపోగా ఈ పాఠశాలను దర్శించే భాగ్యం లేదు ఇప్పటికైనా ఈ ప్రభుత్వ ఎంపీ యూపీ స్కూల్ ని నాడు నేడు పనుల ద్వారా పాఠశాలను మరమ్మతులు చేసి ఊపు రేఖలు మార్చగలరని విద్యార్థిని తల్లితండ్రులు వేడుకుంటున్నారు.

# భీమిలి జిల్లా విద్యా శిక్షణా సంస్థ ను సందర్శించిన జాయింట్ కలెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్



భీమునిపట్నం(విజయభాను న్యూస్) : భీమిలి జిల్లా విద్యా శిక్షణా సంస్థ లో మనబడి- నాడునేడు రెండవ దశలో మంజూరు అయిన కోటిరూపాయల నిధులతో చేపట్టిన కార్యక్రమాలను విశాఖజిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ బుధవారం పరిశీలించారు. డైట్ కమిటీ ద్వారా సంస్థ ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న పనితీరుపై సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ,ఎల్ .చంద్రకళ ,సమగ్ర శిక్షణ ఎపిసి శ్రీనివాసరావు,ఈ ఈ ఎస్. నర్సింగరావు, భీమిలి జోనల్ కమీషనర్ ఎస్. వెంకటరమణ,తహశీల్దార్ కె. వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక పండిట్ నెహ్రూ ఉన్నత పాటశాలను జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ సందర్శించారు .ఇందులో భాగంగా హిందీ మాథ్స్ మరియు ఇంగ్లీష్ సబ్జెక్ట్స్ లో విద్యార్థుల అభ్యసన సామర్ధ్యాలను పరీక్షించారు.ఆయన అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. పచ్చ దనం కార్యాక్రమం లో భాగంగా పాటశాల అవరణ లో కలెక్టర్ శ్రీనివాసన్ డి ఈ ఓ చంద్ర కళ ఇతర అధికారులు మొక్కలు నాటారు.అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో , తహశీల్దారు కె. వేణుగోపాల్ రావు,ఎం ఈ ఓ కె ఎ భాలామణి, స్కూల్ హెచ్ ఎం తిరుమల శ్రీదేవి, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి షటిల్ బ్యాట్మెంటన్ పోటీలకు గిరి విద్యార్థులు ఎంపిక

విజయభాను న్యూస్, అనంతగిరి: జాతీయస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు అరకులోయ క్రీడా పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని, పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ ఎన్ మూర్తి మంగ ళవారం విలేకరులకు తెలిపారు. న్యూఢిల్లీలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లోని ఈ నెల 23,24,25,26 తేదిల్లో అండర్ 14 విభాగంలోని జాతీయ స్థాయి ఓపెన్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాంగి గౌతమ్, కె.ఆదిత్య, అండర్ 12 విభాగంలోని కమిడి సూర్య ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన ముగ్గురు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.




# విద్యార్థులు చనిపోవటానికి కారణం ప్రభుత్వమే..?

## ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా కార్యదర్శి ప్రభు



అల్లూరి జిల్లావిజయ భాను.(పాడేరు) : విద్యార్థిని విద్యార్థులు చనిపోవడానికి ప్రధాన కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే అని అల్లూరి జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ప్రభువు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరకువ్యాలీ మండలంలో బస్కీ పంచాయతీ గాయిబంద గ్రామం వంతల అమృత అనే విద్యార్థి ఏడువ తరగతి బల్లుగుడ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్నా విద్యార్థిని ఆరోగ్యం తీవ్రతరం కావడంతో పాఠశాల యాజమాన్యం హడావిడిగా ఏరియా హాస్పిటల్ కు చేర్పించారని,అయితే పరిస్థితులు విషమించడంతో బుధవారం అమృత చనిపోయినట్టు నిర్ధారించుకున్నారన్నారు. అమ్మఒడి పేరుతో తల్లిదండ్రుల బ్రెయిన్ వాష్ చేసి విద్యార్థులు ప్రాణాలు బలి చేస్తోందన్నారు. ఈ ప్రభుత్వహాస్టల్స్ లో హెల్త్ వర్క్స్ నియమించకపోవడంతో విద్యార్థులు జ్వరాలు వచ్చిన ఆందోళన చెందాల్సిన పరిస్థితి గిరిజన ప్రాంతంలో నెలకొని ఉందన్నారు. హాస్టల్స్లో బాధ్యతగా ఉన్నా వార్డెన్స్ కూడా విద్యార్థులు పట్ల బాధ్యతగా వ్యవరించకపోవడం సరిలేరని, ముఖ్యంగా అధికారులు పర్యవేక్షణ కూడా ఉండకపోవడం గిరిజన విద్యార్థులు దురదృష్టం అని చెప్పారు.ఈ మరణానికి కారకులను విచారించి,వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోందన్నారు..ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు రమణ మండల నాయకులు,తరుణ్,మణి,శ్యామ్ పాల్గొన్నారు.

# దాతల సహకారంతో ఆలయాల అభివృద్ధి

## వైసీపీ నాయకులు డిఎస్ఎన్ రాజు (బుజ్జి)



అచ్యుతాపురం (విజయ భాను న్యూస్) : దాతల సహకారంతో ఆలయాలు, మందిరాలు అభివృద్ధి చెందుతాయని వైసీపీ నాయకులు డిఎస్ ఎన్ రాజు (బుజ్జి) అన్నారు. బుధవారం మండలంలోని సెజ్ కాలనీలో గల నాయనమ్మ పాలెం గ్రామంలో కొత్తమ్మ తల్లి, బండిమ్మ తల్లి అమ్మవార్ల ఆలయానికి పెయింట్ వేసేందుకు ఆర్ సి ఎల్ కంపెనీ కాంట్రాక్టర్ రెడ్డి లక్ష రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్ఎన్ రాజు ఆయన మాట్లాడుతూ అమ్మవార్ల ఆలయం అభివృద్ధికి దాతలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోవాడ అప్పలనాయుడు, కిరణ్ కుమార్, సంజీవ్, రాజాన చంద్రశేఖర్, లాలం శివాజీ ,సునీల్, ప్రసాద్, రమేష్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు .

# పరశురాముడు ప్రతిష్టించిన చివరి శివలింగం



నల్గొండ జిల్లాలో అతిపురా తనమైన ఆలయాల్లో ఒకటిగా పేరుగాంచిన ఆలయం చెర్వు గట్టు జడల రామలింగేశ్వర స్వామి వారి ఆలయం. పరశురాముడు ఈ శివలింగాన్ని ప్రతిష్టించినట్లు ప్రతీతి. క్షత్రియ సంహారానం తరం, తన పాప ప్రక్షాళనకోసం పరశురాము డు 108 శివలింగాలను ప్రతిష్టించాడని, ఆయన ప్రతిష్టించిన 108 శివలింగాలలో చివరి లింగం జడల రామలింగేశ్వర స్వామిదని స్థలపురాణం.

నల్గొండ జిల్లా నార్కట్ మండల కేంద్రానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఎల్లారెడ్డి గూడెం అనే అందమైన గ్రామంలో ఈ ఆలయం వెలసింది. ఈ గ్రామానికి తూర్పు వైపున ఒక చెరువు, ఆచెరువు గట్టున పార్వతీ సమేత మల్లిఖార్జున స్వామి దేవాలయం ఉంది. ఆ దేవాలయానికి పశ్చిమాన గల కొండపై శ్రీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఈ క్షేత్రం నల్గొండకు 14 కిలోమీటర్ల దూరంలో, అద్దంకి నార్కట్పల్లి ప్రధాన రహదారికి ఒక కిలో మీటరు దూరంలో ఉంది.

**స్థలపురాణం:** పూర్వం హైహయ వంశ మూల పురుషుడు, కార్త వీర్జార్జున చక్రవర్తి సపరివారంగా వేట కోసం దండకారణ్యానికి బయలుదేరాడు. అవిశ్రాం తంగా వేటాడిన పిదప బడలికకు గురైన చక్రవర్తి, సపరివారంగా సమీపంలోని జమదగ్ని ఆశ్రమానికి వెళ్లాడు. అప్పుడు జమదగ్ని మహర్షి తన దగ్గరున్న ధేనువు సాయంతో క్షణాలతో వేలాది సంఖ్యలలో ఉన్న రాజ పరివారానికి షడ్రసోపేతమైన విందు భోజనాన్ని ఏర్పాటు చేశాడు. ఈ ధేనువు మహత్తును మహర్షి దగ్గర అడిగి తెలుసుకున్న కార్తవీర్యార్జునుడు తనకు ఆ ధేనువు కావాలని అడుగుతాడు.అందుకు మహర్షి తిరస్కరించడంతో కోపితుడైన కార్తవీర్యార్జునుడు, జమదగ్నిని సంహరించి ధేనువును తీసుకుని వెళతాడు. ఆ సమయంలో పరశురాముడు బయటకు వెళ్లి, తిరిగి పరశువుతో (గొడ్డలి) కార్త వీర్యార్జుని సంహరించి, ఇరవై ఒక్కసార్లు భూ ప్రదక్షిణంచేసి క్షత్రియ సంహారం చేస్తాడు.

క్షత్రియ వధానంతరం, తాను చేసిన పాప పరిహారార్థం దేశం నలుమూలలా 108 శివలింగాలను ప్రతిష్టించి, ఒక్కొక్క లింగం చెంత వేలాది సంవత్సరాలు తపస్సుచేసి, ఆ తపోఫలాన్ని, ఆ క్షేత్రానికి ధారపోసి, మానవ కళ్యాణానికి పాటుబడ్డాడు. అలా ప్రతిష్టించిన శివలింగాలలో చిట్టచివరిదైన 108 వ శివలింగం ఈ చెర్వుగట్టు క్షేత్రంలోని జడల రామలింగేశ్వరుడు.ఈ ప్రదేశంలో పరశురాముడు శివుని వేడుతూ.. ఎంతకాలం తపస్సు చేసినప్పటికీ శివుడు ప్రత్యక్షం కాకపోవడంతో, కోపగించుకున్న పరశురాముడు తన గొడ్డలితో శివలింగం ఊర్ధ్వభాగంపై ఒక దెబ్బ వేశాడు. అప్పుడు శివుడు ప్రత్యక్షమై, ఇంతకాలం నువ్వు తపస్సు చేసిన ప్రాంతం, ప్రముఖ శైవక్షేత్రంగా వెలుగొందు తుందని, కలియుగాంతం వరకు తానిక్కడే ఉండి భక్తులకు అనుగ్రహిస్తుంటానని చెప్పాడు. అనంతరం పరశురాముడు కూడ ఇక్కడే లింగాకృతిని పొంది శివసాయుజ్యాన్ని పొందాడట. పరశురాముని ఆత్మలింగము జడల రామలింగేశ్వరాలయానికి దరిదాపుల్లో వేరొక గుహలో ఉంది. రామలింగేశ్వరుని ఊర్ధ్వభాగాన పరశురాముడు గండ్ర గొడ్డలితో దెబ్బవేసిన చోట జడల వంటి నిర్మాణాలు ఉన్నాయి. అందుకనే స్వామిని జడల రామలింగేశ్వరస్వామి అని అంటారు. కొండపై గుహలోగల జడల రామలింగేశ్వరునికి 12వ శతాబ్దానికి చెందిన కాకతీయ గణపతిదేవ చక్రవర్తి గుహాలయాన్ని నిర్మించాడు. ఈ ఆలయంలో తొలి ఏకాదశినాడు, కార్తీక సోమవారాల్లో, పౌర్ణమి, మహాశివరాత్రి పర్వదినాలలో కడువైభవంగా ఉత్సవాలు జరుగుతుంటాయి.

# శ్రీరంగం దేవాలయం.. ప్రపంచంలోనే అతిపెద్దది



శ్రీరంగం శ్రీమహావిష్ణువు దివ్యక్షేత్రాలలో మొదటిది మరియు ముఖ్యమైనది. విష్ణువు పాలసముద్రం నుండి ఇక్కడే ఉద్భవించినది. ప్రపంచములో అతిపెద్ద విష్ణు దేవాలయం కూడా ఇదే. భూలోక వైకుంఠం, ఆలయాల ద్వీపం, తిరువరంగన్ అనేవి శ్రీరంగం క్షేత్రానికి గల ఇతర పేర్లు. శ్రీరంగం ఆలయాన్ని ఇండియన్ వాటికన్ గా కూడా పిలుస్తారు. శ్రీరంగం ఆలయం, తిరుచిరాపల్లి లేదా ట్రిచి పట్టణానికి కేవలం 8 కిలోమీటర్ల దూరంలో కలదు. దేవాలయం కావేరి - కొల్లిదం (కావేరి నదికి ఉపనది) నదుల మధ్య కొలువై ఉన్నది. ఈ క్షేత్రం నిత్యం శ్రీరంగనాథుని నామస్మరణలతో మారుమ్రోగుతూ ఉంటుంది. విష్ణుభగవానిని 108 దివ్య క్షేత్రాలలో ఇదే మొదటిది మరియు స్వయంభూ క్షేత్రం కూడా. అరుణాచలేశ్వరుని ఆలయ మహత్యం ! శ్రీరంగం గురించి పురాణాల్లో ... రావణుడు తమ్ముడు విభీషణుడు, అన్న చేసే దురాగతాలు చూడలేక హితబోధనలు చేస్తాడు. నీవు చెప్తే నేను వినాలా !! అన్నట్లు రావణుడు ఆ మాటలను పెడచెవిన పెడితే, విభీషణుడు రాముడు వద్దకు వెళతాడు. రావణుడి వధ అనంతరం, విభీషణుడు భక్తికి మెచ్చిన రాముడు అతనికి రంగనాథుడి విగ్రహం కానుకగా ఇచ్చి, దానిని కింద పెట్టకూడదని ఉపదేశిస్తాడు. లంక కు వెళ్తున్న తరుణంలో విభీషణుడు ఆ విగ్రహాన్ని కింద పెట్టి విశ్రాంతి తీసుకుంటాడు. కాసేపయినాక తిరిగి లేచి ఆ విగ్రహాన్ని పైకి ఎత్తుతాడు ... కానీ ఆ విగ్రహం లేవదు. అప్పుడు ఆ ప్రాంతాన్ని పాలించే రాజు ధర్మచోళుడు అతనిని ఓదారుస్తాడు. అతని అనుమతితో ఆ విగ్రహం ఉన్న చోటే ఆలయాన్ని నిర్మిస్తాడు. విభీషణుడు కోరిక మేరకు స్వామివారు దక్షిణ దిక్కున తిరుగుతాడు (లంక దక్షిణ దిక్కున కలదు).



# విశాఖ శారదా పీఠాధిపతులను కలిసిన మంత్రి కొట్టు సత్యనారాయణ

- రిషికేష్ వెళ్ళి స్వరూపానందేంద్ర ఆశీస్సులు అందుకున్న మంత్రి
- మంత్రి వెంట దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్
- అన్ని ఆలయాలకు ధూప దీప నైవేద్యం స్కీమును వర్తింపజేయాలన్న స్వామీజి



రిషికేష్ (విజయభాను న్యూస్) : చాతుర్మాస్య దీక్ష కోసం రిషికేష్‌లో ఉన్న విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులను దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ప్రిన్సిపల్ సెక్రటరీ అనిల్ కుమార్ సింఘాల్, కమిషనర్ హరి జవహర్‌లాల్ బుధవారం కలిసారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామివార్లు చాతుర్మాస్య దీక్ష చేపట్టిన నేపథ్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు. శ్రీ శారదా స్వరూప రాజశ్యామల, చంద్రమౌళీశ్వరుల నిత్య పీఠార్చనలో పాల్గొని స్వరూపానందేంద్ర స్వామి చేతులమీదుగా తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈసందర్భంగా స్వరూపానందేంద్ర స్వామి పలు అంశాలను మంత్రి కొట్టు సత్యనారాయణ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న అన్ని ఆలయాలకు ధూప దీప నైవేద్యాల స్కీమును వర్తింపజేయాలని సూచించారు. శ్రీకూర్మం, త్రిపురాంతకం వంటి పురాతన ఆలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఆయా ఆలయాల్లో కుంభాభిషేకాలు చేపట్టాలని సూచించారు. ఆగమ సలహా మండలిని తక్షణం ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయాల్లో ప్రధాన భూమిక పోషించేది అర్చకులేనని, వారి సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని అధికారులకు తెలిపారు.

# ఈపిడిసిఎల్ ఎంప్లాయ్ గ్రీవెన్స్ పోర్టల్ ను ప్రారంభించిన సిఎండి కె.సంతోషరావు



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకుగాను ప్రత్యేకంగా రూపొందించబడిన ఉద్యోగుల సమస్యల పరిష్కార పోర్టల్ (ఎంప్లాయ్ గ్రీవెన్స్ పోర్టల్ ) ను సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎండి కె.సంతోషరావు మాట్లాడుతూ ఎంప్లాయ్ గ్రీవెన్స్ పోర్టల్ ఉద్యోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని, ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికై ఉపయోగించుకోవాలని కోరారు.

ఈ పోర్టల్ ద్వారా ఏపిఈపిడిసిఎల్ పరిధిలోని 11 జిల్లాల ఉద్యోగులు తమ ఉద్యోగ సంబందిత సమస్యల పరిష్కారం కొరకు సంస్థ హెచ్ ఆర్ డి విభాగంలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఉద్యోగి సమస్యను నమోదుచేసుకొన్న వెంటనే ఆ ఉద్యోగి పోర్టల్ లో నమోదు చేసిన మొబైల్ ఫోన్ కి ఒక సంక్షిప్త సందేశం (ఎస్.ఏం.ఎస్) పంపబడుతుందన్నారు. ఉద్యోగులు నమోదు చేసుకొన్న సమస్యలను కార్పొరేట్ కార్యాలయంలోని ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించి వాటి సత్వర పరిష్కారానికై ఆదేశాలు జారీ చేస్తారని, సమస్య పరిష్కారం అయిన వెంటనే ఉద్యోగికి సమస్య పరిష్కారమైనట్లు మరొక సంక్షిప్త సందేశం (ఎస్. ఏం. ఎస్) పంపబడుతుందని, దానికి సంబంధించిన పూర్తి వివరాలు, ఉత్తర్వులు పోర్టల్ ద్వారా పొందవచ్చన్నారు. ఈ పోర్టల్ ను రూపొందించిన మానవ వనరుల విభాగాన్ని, ఐటి విభాగాన్ని సిఎండి అభినందించారు. కార్యక్రమంలో ఎంప్లాయ్ గ్రీవెన్స్ పోర్టల్ పనితీరును సంస్థ మానవ వనరుల విభాగ సిజిఎం ఏ.వి.వి.సూర్యప్రతాప్ వివరించారు. కార్యక్రమంలో ఇతర సిజిఎంలు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఫెన్సింగ్ విజేతలకు కృష్ణదాస్ అభినందనలు



పోలాకి(విజయభాను న్యూస్): రాష్ట్ర స్థాయి శాప్ లీగ్ ఫెన్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అభినందించారు. జూలై 15, 16వ తేదీల్లో కర్నూలు డీఎస్ఏ మైదానంలో జరిగిన పోటీల్లో జిల్లాకు చెందిన వై.జ్యోతి, వై.మౌనిక, వి. బేబీ శ్రావణి, ఎస్. అనుశ్రీ, టి.హేమని, ఎస్.యమున, కె.ఎస్. భవానీ కాంస్య పతకాలు సాధించారు. వీరు తాము గెలుచుకున్న పతకాలతో పోలాకి లోని మబుగామ్ లో కృష్ణదాస్ ను బుధవారం ఉదయం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇదే స్ఫూర్తితో జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లాలని ఆకాంక్షించారు.

# ప్లాస్టిక్ నిర్మూలనకు బ్యాంక్ ఆఫ్ బరోడా కృషి అభినందనీయం

- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్లాస్టిక్ నిర్మూలనకు బ్యాంక్ ఆఫ్ బరోడా కృషి అభినందనీయమైనదని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. బుధవారం ఆయన బ్యాంక్ ఆఫ్ బరోడా 115 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విశాఖ బీచ్ రోడ్డులో బ్యాంక్ సిబ్బంది ప్లాస్టిక్ సంచులు విడనాడండి, జూట్ బ్యాగులు, గుడ్డ సంచులు వాడండి, పర్యావరణాన్ని కాపాడండి అంటూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిద్దేందుకు జిల్లా కలెక్టరు గారి ఆదేశాలతో విశాఖలో ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించామని, ప్రజల్లో అవగాహన కల్పిస్తూ పర్యావరణానికి ముప్పు చేసే ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించామన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీర్చిద్దేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యావరణకు ఎంతో కృషి చేస్తున్నారని, దీనిలో భాగంగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ ను ప్రవేశ పెట్టి నగరాన్ని శుభ్రపరచడం జరుగుతున్నాయని తెలిపారు. విశాఖ నగరం ఎంతో సుందర నగరమని, ఎంతోమంది దేశ విదేశాల నుండి పర్యాటకులు వస్తారని, వారికి మంచి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని, అందుకు నగర ప్రజలు సహకరించి ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేయాలని బ్యాంక్ ఆఫ్ బరోడా వాలే ఇతర బ్యాంకులు, సంస్థలు, పరిశ్రమలు కృసి చేయాలని తెలిపారు. అనంతరం బ్యాంక్ ఆఫ్ బరోడా రీజనల్ మేనేజర్ వై వి కోటేశ్వర రావు మాట్లాడుతూ బ్యాంకు ఆఫ్ బరోడా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సామాజిక బాధ్యతతో జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్,సహాయ సహకరలతో క్లిన్ విశాఖ గ్రీన్ విశాఖ అనే నినాదంతో ప్లాస్టిక్ పై అవగాహన ర్యాలీ నిర్వహించామని, బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రతి బ్రాంచ్ లో నార, గుడ్డ సంచులు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్యారి బ్యాగులు విడనాడి నార సంచులను వాడాలని, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని ఈసందర్భంగా ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన, ఉక్కు శాఖ మంత్రితో

# విశాఖ ఎంపీ ఎంవీవీ భేటీ



న్యూ ఢిల్లీ (విజయభాను న్యూస్): కేంద్ర పౌర విమానయాన, ఉక్కు శాఖామంత్రి జ్యోతిరాదిత్య సింధియా తో విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ ఢిల్లీలో ఆయన కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్రమంత్రిని స్టీల్ ప్లాంట్ యూనియన్ నాయకుల బృందంతో కలిసి కోరారు మరియు స్టీల్ ప్లాంట్ యొక్క శ్రేయస్సు కోసం క్యాప్టివ్ ఇనుప ఖనిజం గనులను కేటాయించాలని, అలాగే 1-1-2017 నుండి బకాయి ఉన్న ఉద్యోగులందరికీ కొత్త వేతన విధానాన్ని అమలు చేయాలని కోరారు. దేశంలో ఇతర స్టీల్ ప్లాంట్‌లు ఇప్పటికే బకాయిలు చెల్లించి కొత్త పే స్కేలు అమలు చేశాయని మంత్రికి వివరించారు అలానే విశాఖపట్నం విమానాశ్రయం నుండి అన్ని ముఖ్యమైన నగరాలకు మరిన్ని విమానాలను నడపాలని కోరుతూ విశాఖపట్నం విమానాశ్రయంలో నూతనంగా నిర్మించిన టెర్మినల్ భవనం ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు. ఎంపీ వెంట స్టీల్ ప్లాంట్ యూనియన్ నాయకులు మంత్రి రాజశేఖర్, డీ.ఆదినారాయణ, ఆళ్ళ శివ గణేష్, గణపతి రెడ్డి, కేఎస్ఎన్ రావు, రామకృష్ణ, జీలకర్ర నాగేంద్ర తదితరులు ఉన్నారు.

# ఏపీలో ప్యాక్స్ కంప్యూటరీకరణ

న్యూ ఢిల్లీ(విజయభాను న్యూస్): వచ్చే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ లోని 1922 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను కంప్యూటరీకరణ చేయనున్నట్లు సహకార శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. రాజ్యసభలో బుధవారం విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఈ విషయం చెప్పారు. కంప్యూటరీకరణ ద్వారా దేశంలోని 63 వేల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సామర్థ్యాన్ని పెంపొందించి, వివిధ రకాల సేవలు అందుబాటులోకి తేవడం, పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడం కంప్యూటరైజేషన్ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. రాష్ట్ర సహకార బ్యాంక్‌ల జాతీయ సమాఖ్య (నాఫ్స్కాబ్) లెక్కల ప్రకారం 2019-20 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో 1,992 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయి.

వాటిలో 1922 సంఘాలలో ఇప్పటికే నాబార్డ్ సర్వే చేసింది. ఈ మొత్తం సంఘాలలో ఎన్నింటిని కంప్యూటరీకరణ చేయాలో రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి చెప్పారు.

# గీతం దంత వైద్య కళాశాలకు జాతీయ స్థాయిలో 33వ ర్యాంకు



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : జాతీయ స్థాన్నలో కేంద్రవిద్యాశాఖ ఇటీవల ప్రకటించిన ఎన్.ఐ.ఆర్.ఎఫ్. (నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్) 2022 ర్యాంకింగ్ లలో గీతం దంత వైద్య కళాశాల మరియు ఆస్పత్రి కి 33 వర్యాంకు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సీతారామరాజు తెలిపారు. దేశంలోని 300కు పైగా ప్రభుత్వ, ప్రైవేటు దంత కళాశాలల పనితీరును పరిశీలించి ఈ ర్యాంకులను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. 20 సంవత్సరాల క్రిందట ఏర్పాటైన గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి అండర్ గ్రాడ్యుయేట్ స్థాన్నలో బి.డి.ఎస్. కోర్సుతో పాటు పి.జి. కోర్సులను ఉన్నత ప్రమాణాలతో నిర్వహిస్తోందన్నారు.

నోటి ఆరోగ్యంపై ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలతో పాటు ఏటా దాదాపు లక్ష మందికి వైద్య సేవలు అందిస్తోందని తెలిపారు. బోధన, బోధనేతర సిబ్బంది సమిష్ఠి కృషితో భవిష్యత్తులో మెరుగైన ర్యాంకు సాధిస్తామన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com